నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 07, జనవరి 2023 16 పేజీలు






16లో...

## చండూరులో పలు అభివృద్ధి పనులకు కేటీఆర్ శంకుస్థాపన

### రాష్ట్ర అభివృద్ధి నమూనానే దేశానికి..

# దిక్సూచి



## పేదలను కొట్టి పెద్దలకు పంచుతున్న మోడీ ప్రభుత్వం

హుజూర్‌నగర్, (గరిడేపల్లి) జనవరి 6 ప్రభాతవార్త

ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. హుజూర్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజల సొమ్ముతో కేంద్ర ప్రభుత్వం కులుకుతుందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డ ఎనిమిదిన్నర సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రం పన్నుల రూపంలో రూ.3,68,000 కోట్లను చెల్లిస్తే మన రాష్ట్రానికి

2 లో..



- ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారు
- కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన కెటిఆర్
- నా మాట తప్పయితే మంత్రి పదవికి రాజీనామా
- బిజెపికి సవాల్ విసిరిన కెటిఆర్
- రూ.3,500 కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి

## నేడే దరఖాస్తుకు..

# తుది గడువు



2లో...

చిట్యాల రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందిస్తుంది. ప్రతి సంవత్సరం రెండు విడతల్లో రూ. 5 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గత నెల డిసెంబర్ 28 నుండి విడతల వారీగా ఎకరం భూమి నుండి ప్రారంభించి ప్రస్తుతం నాలుగు ఎకరాలకు సంబంధించి నగదు జమ చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్త వారికి సైతం సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో జనవరి 7లోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది.

- మరి పోర్టల్ లింకు తెరుచుకునేదెప్పుడో?
- కొత్త పట్టాదారులు దరఖాస్తుకే పరిమితం
- మండలంలో 1602 మంది రైతులు పథకానికి అర్హులు
- కొత్త పట్టాదారుల నమోదుకు తెరుచుకోని లింకు
- రేపటితో ముగియనున్న దరఖాస్తు గడువు



2లో...

## విద్యా వ్యవస్థ మరింత బలోపేతం

### ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి

గుండాల, జనవరి 06 ప్రభాతవార్త :

ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మనఊరు మనబడి పథకంలో భాగంగా వెల్మజాల, గుండాల గ్రామాల్లోని



16లో...

## బిజెపి విజయం ఖాయం

### -సినీ నటి, బిజెపి నాయకురాలు కవిత




# రాష్ట్ర అభివృద్ధి నమూనానే దేశానికి దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి..)

మాత్రం కేవలం రూ.1 లక్ష 68వేల కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఈ విషయంలో తాను చెప్పింది తప్పయితే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కెటిఆర్ సవాల్ విసిరారు. నేను చెప్పింది నిజమైతే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేయకపోయినా కనీసం తెలంగాణ ప్రజల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల రూపకల్పన నేడు దేశానికి దిక్సూచిలా నిలిచాయని తెలిపారు. దేశంలో తలసరి ఆదాయం రూ.1 లక్ష 49వేలు అయితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2లక్షల 79వేలుగా ఉందన్నారు. దీనిని బట్టి ఎవరు సమర్ధవంతమైన పాలన అందిస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. మోడీ కంటే ముందు ఉన్న 14మంది ప్రధానమంత్రులు అందరు కలిసి రూ.56 లక్షల కోట్ల అప్పులు చేస్తే ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో ఒక్కమోడీనే రూ.100లక్షల కోట్లు అప్పు చేసి ప్రతి భారతీయుడిపై రూ.1లక్ష 25వేల అప్పు భారాన్ని మోపాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మోడీ పాలనలో పేదలను కొట్టి పెద్దలకు పంచేందుకే సిద్దపడిందే తప్ప ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదన్నారు. కేవలం ప్రధానమంత్రిమోడీ దోస్తులనే సంపన్నులుగా తీర్చిదిద్దిన ఘనత మూటగట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో చేసిన అప్పులు పెట్టుబడులుగా మార్చి సంపదను పెంచే విధంగా పునరుత్పత్తి చేస్తుంటే మోడీ ప్రభుత్వం కళ్లు మండుతున్నాయన్నారు. అవార్డులు ఉత్తగానే రావని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల ద్వారానే దేశంలోనే అత్యుత్తమ అవార్డులన్నీ మన రాష్ట్రానికి దక్కాయని తెలిపారు. తెలంగాణలో ఆదర్శపాలన అందిస్తున్న కెసిఆర్ నాయకత్వ పటిమను, దక్షతను దేశాభివృద్ధికి అవసరమైన కార్యక్షేత్రంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అందిస్తున్న సంక్షేమఫథకాలు ఇతరరాష్ట్రాల లో విస్తరించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. విషయ పరిజ్ఞానం లేని అవగాహన లేని బిజెపి నాయకులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి నలుగురు సన్నాసి ఎంపిలు తోడై నిరంతరం కెసిఆర్‌పై దుర్భాషలాడుతున్నారని, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ పేరు బిఆర్ఎస్‌గా మారిందే తప్ప జెండా, అజెండా మారలేదని అదే డిఎన్ఏతో అభివృద్ధి వైపు, ప్రజాసంక్షేమంవైపు పరుగులు తీస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలిచిన మూడేండ్ల కాలంలో రూ.3వేల 500 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఇంత తక్కువ కాలంలో మా వెంటపడి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడిన ఘనత ఎమ్మెల్యే సైదిరెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమంపైతపన ఉన్న నాయకుడైతే చేయాలనే ఆరాటం, ఉత్సాహం ఉంటే అభివృద్ధి లక్ష్యాలు సాధించవచ్చని ఎమ్మెల్యే సైదిరెడ్డి నిరూపించారని తెలిపారు. ఉప ఎన్నిక సమయంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిధులను మంజూరు చేయడమే కాకుండా పనులు పూర్తి చేసేందుకు పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సాగు నీటిరంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రూ.2వేల కోట్లతో కొత్త ఎత్తిపోతల పథకాలు గతంలో ఉన్న లిఫ్ట్‌ల మరమ్మతులు వ్యవసాయానికి సాగునీటిని అందజేసే కాలువల మరమ్మత్తుల కోసం నిధులు వెచ్చించినట్లు తెలిపారు. రూ.35కోట్లతో నియోజకవర్గంలోని తండాలకు ప్రధాన రహదారులతో పాటు లింక్‌రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో ప్రస్తుతం ఇఎస్ఐ, డిస్పెన్సరీని ప్రారంభించుకున్నామని, త్వరలోనే పూర్తిస్థాయి హాస్పటల్‌ను నిర్మిస్తామని తెలిపారు. పెండింగ్‌లోఉన్న 2,100 డబల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం రూ.60కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు రైతుబంధు ద్వారా 66 లక్షలమంది రైతుల ఖాతాలలో రూ.65వేలకోట్లను జమ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకోసం రూ.35 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యే సైదిరెడ్డి కోరగా మంత్రి కెటిఆర్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పాలకీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ జహంగీర్‌దర్గా మాదిరిగా అభివృద్ధిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మేళ్లచెరువు మండలంలో నిర్వహించే జాతరను రాష్ట్రస్థాయి జాతరగా ప్రకటించాలని ఎమ్మెల్యే సైదిరెడ్డి కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర జాతరగా ప్రకటించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికలలో గతంలోకంటే ఎక్కువ మెజార్టీతో ఎమ్మెల్యేగా సైదిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అంతకు ముందు రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తక్కువకాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప విజనరీ కెటిఆర్ నిలిచారని తెలిపారు. తెలంగాణలో కెసిఆర్ అందిస్తున్నపాలనతో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని దీంతో తెలంగాణలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కెసిఆర్‌నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీగా మారగానే మొట్టమొదట ఏపిలోని నాయకులే చేరారని, అక్కడి ప్రజలు కెసిఆర్‌పై కోపంగా ఉంటారనేది అవాస్తమని ఆంధ్రప్రదేశ్‌ను కెసిఆర్ లాంటి వారికి అప్పగిస్తేబాగుంటుందని కోరుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివిధ రాష్ట్రాలు కోరుకున్నాయని కెసిఆర్ పాలనాదక్షతను దేశ ప్రజలు కోరుకోవడమే కాకుండావిశ్వసిస్తున్నారని తెలిపారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో దేశంలో ఒకసంచలనం సృష్టిస్తుందనితెలిపారు. మొదట ఇఎస్ఐడిస్పెన్సరీ తోపాటు ఎస్‌టివో కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. దీంతోపాటు కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోసంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు శానంపూడి సైది రెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, భాస్కర్‌రావు, భరత్, చిరుమర్తి లింగయ్య, గాదరికిశోర్, కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్‌తోపాటు మున్సిపల్ చైర్మన్లు గెల్లి అర్చన రవి, చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, నియోజకవర్గంలోనిజడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ హైలెట్స్ ...

1, 11.39 నిమిషాలకు హుజూర్‌నగర్ పట్టణానికి చేరుకున్న కెటిఆర్

2. 11.45 ని.లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధులతో కొద్దిసేపు ముచ్చటించారు.

3. ఎన్‌ఏసి మహిళలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి కెటిఆర్

4. 12.05 ని.లకు ఇఎస్ఐ డిస్పెన్సరీని ప్రారంభించారు. అక్కడ కొద్దిసేపు బిఆర్ఎస్ మంత్రి జగదీష్‌రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ముచ్చటించారు. ఈ సమయంలో లోపలకు ఎవరినీ అనుమతించక పోవడంతో లోపల ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉండటంతో ఎలాంటి చర్చ జరుగుతుందోనన్న ఆసక్తిని మీడియా వారు కనబరిచారు.

5. కెటిఆర్ పర్యటన దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని పలు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. 12.30 ని.లకు ఎస్‌టివో నూతన భవన కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.

6. సభాస్థలానికి 12.40 ని.లకే పెద్ద ఎత్తున జనం చేరుకున్నారు. సభావేదికపై కళాకారుల బృందం ఆటపాటలతో ఉత్సాహపరిచారు.

7. 1.30 ని.లకు కెటిఆర్ సభాప్రాంగణానికి చేరుకున్నారు.

# నేడే దరఖాస్తుకు తుది గడువు

(మొదటి పేజీ తరువాయి..)

క్లస్టర్ల పరిధిలో వ్యవసాయశాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే సంబంధిత పోర్టల్ తెరుచుకోకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు.

**డిసెంబర్ 20 వరకు కొత్తగా పట్టా ఉన్నవారే అర్హులు...**

వానాకాలం తరువాత భూముల క్రయవిక్రయాలు, యాజమాన్య హక్కుల బదిలీలు, వారసత్వ పట్టాల మార్పిడి చేసిన వారు మండలంలో 1602 మందిని పథకానికి అర్హులుగా గుర్తించారు. 2022 డిసెంబర్ 20 వరకు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారిని అర్హులుగా స్పష్టం చేసింది. దీంతో ఎంతో మంది ముందుకొచ్చి ధరఖాస్తు పత్రాలు సమర్పిస్తున్నారు. రేపటితో గడువు ముగియనుంది. సంబంధిత పోర్టల్ మాత్రం ఇప్పటి వరకు తెరుచుకోకపోవడంతో ఆ ధరఖాస్తులను అధికారులు అలాగే పెట్టేశారు.

**పోర్టల్ తెరుచుకోక...ముందడుగు పడక**

పెట్టుబడి సాయం పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుబంధు పోర్టల్‌ను రూపొందించింది. ప్రారంభంలో సీసీఎల్ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని నేరుగా నిక్షిప్తం చేసి ఖాతాల్లో నగదు జమ చేశారు. గతంలో ధరఖాస్తుదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏఈవోలు ట్యాబ్‌లో నమోదు చేసేవారు. ఇందుకు ప్రత్యేక లాగిన్ కేటాయించారు. ఈసారి ధరఖాస్తు గడువు ముగింపుకు రెండు రోజులే ఉన్నా పోర్టల్ మాత్రం ఇంత వరకు తెరుచుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ముందడుగు పడడం లేదు. రైతుల్లో అయోమయం నెలకొంది. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబును వివరణ కోరగా ప్రస్తుతం పోర్టల్ నమోదు ప్రక్రియ నిలిచిపోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి పోర్టల్ తెరుచుకునే అవకాశం ఉందన్నారు. పోర్టల్ తెరుచుకోగానే వెంటనే వివరాలను నమోదు చేయిస్తామని తెలిపారు.

# ఇష్టారాజ్యంగా రియల్టర్ల అక్రమ వెంచర్లు

## పట్టించుకోని అధికారులు

**మర్రిగూడ, జనవరి 06 ప్రభాతవార్త**

మొక్కుబడిగా అధికారుల పర్యవేక్షణ, ప్రజాప్రతినిధుల అలసత్వం వెరసి మండలంలో రియల్టర్లు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయతీ, మండల స్థాయి అధికారుల అనుమతులు లేకుండానే అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని దీంతో రైతులు, గ్రామస్తులు ఇటీవల సంబంధిత అధికారులకు ఫిర్యాధు చేశారు. రియల్టర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి సక్రమమైన భూములను వదిలేసి పురాతన వ్యవసాయ భూములను మట్టితో పూడ్చివేసి అదే స్థలంలో వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. అంతే కాక మండలంలో ఎకరాకు రూ. 60 నుండి 80 లక్షలకు పైగా ధర పలకడంతో బీడు భూములలో పెద్దరాళ్లను తొలగించి గుంతలు తవ్వి మట్టితో నింపి చదును చేస్తున్నారు. ఇందుకు నిదర్శనం తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, యరుగండ్లపల్లి, మర్రిగూడ గ్రామాల్లో రియల్టర్లు కొనుగోలుదారులను మోసగించేందుకు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు సమీపంలో ఉన్న బీడు భూములే కాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూములను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ పాలకవర్గాలకు చెల్లించాల్సిన పన్నులు ఎగవేసేందుకు పలు గ్రామాల్లో రియల్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల తమ్మడపల్లిలోని సర్వే నెంబర్ 50, 59, 60, 73, 74లలో గల 42 ఎకరాలలో రియల్టర్లు అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేశారని, తవ్వకాలు జరిపి రాళ్లు పాతారని గ్రామస్తులతో సహా సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు ఎంపీవో ఝాన్సీకి ఫిర్యాధు చేసిన విషయం పాఠకులకు విదితమే. వెంచర్ ఏర్పాటుకు అనుమతుల కోసం ధరఖాస్తు చేసుకోవాలని నిలిపివేసినట్లు సమాచారం. అక్రమ వెంచర్లపై సంబంధిత శాఖ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.





# విద్యా వ్యవస్థ మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి..)

పాఠశాలలకు మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేసిన ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి విద్యాబోధన జరుగుతున్న విదానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జెడ్పిటిసి కోలుకొండ లక్ష్మి రాములు, జిల్లా కోఆప్షన్‌సభ్యులు ఎండి.ఖలీల్, తహశీల్దార్ జ్యోతి, ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్‌లు సంగి బాలకృష్ణ, చిందం వరలక్ష్మి, పాల అబ్బులు, దార సైదులు, దుంపల శ్రీనివాస్, మాజి ఎంపిపి సంగి వేణుగోపాల్, ఎంపిటిసిలు పొన్నగాని మహేష్, కుంచాల సుశీల, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరీఫుద్దిన్, పిఆర్ఏఈ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల విద్యార్థుల్లోని ప్రతిభ వెలికివస్తుంది: ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:

క్రీడల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికివస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహాయ్య 67వ జయంతి సందర్భంగా ఎన్ఎల్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఈనెల 9వ తేదీన నిర్వహించే నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల కరపత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎల్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఇలాంటి క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఈపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 1,00,016, రెండవ బహుమతి 75,016, మూడవ బహుమతి 50,016, నాల్గవ బహుమతి 25,016, ఐదవ బహుమతి 12,016, అరవ బహుమతి 10,016లను అందజేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. మొత్తం 8 ఫోల్స్‌గా విభజించి 6 మండలాలు, 2 మున్సిపాలిటీల నుంచి ఒక టీం తీసుకొని బై తీయడం జరుగుతుందని పేర్కొన్నాడు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి



పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, సైదాచారి, మెండే సైదులు, జింకల ప్రసాద్, గోపిశెట్టి సైదులు, గార్లపాటి ఎల్లయ్య, నల్లమెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్ల ప్రైవేటీకరణ అపాలి: సీఐటీయు

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీంలో ఉన్న అంగన్‌వాడీ, అశా, మధ్యాహ్న భోజనం, ఏజెన్సీ ఇతర రంగాలను ప్రైవేటుపరం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహారిస్తుందని తక్షణమే ఉపసంహారించుకొని రెగ్యులర్ చేయాలని సీఐటీయు జిల్లా ఉపా ధ్యాక్షులు అవుతా సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అశా వర్కర్లతో నిరసన వ్యక్త పరుస్తూ హాలియా వైద్య అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నరేంద్రమోదీ 44 కార్మిక చట్టాలు నాలుగు కోడులుగా కుదించి కార్మికుల శ్రమదోపిడి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా వివిధ స్కీంలో 75 రంగాలలో ఉన్నాయని ఈ రంగులో పని చేస్తున్న కార్మికుల అందరి ఇన రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత , పీఎఫ్, ఈఎస్ఐ ఇతర చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5వ తేదీన జరిగే ఛలో డిల్లీని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో మెడికల్, హెల్త్ నాయకులు ప్రమీల, జిల్లా నాయకులు భూలక్ష్మి, రామేశ్వరీ, పార్వతి, ఇందిరమ్మ, నాగేంద్ర, సువర్ణ, నాగరాణి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త

సేవే లక్ష్యంగా ప్రతి లయన్ ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. చౌటుప్పల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాసుల వెంకటేశం అధ్యక్షతన శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న 10 అంగన్‌వాడీ సెంటర్లకు రూ.60 వేల విలువచేసే బీరువాలను బహుకరించారు. అనంతరం జైకేసారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్, జూట్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయాలన్న లక్ష్యంతోనే లయన్స్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రంగాల వారికి అంచెల వారిగా తమ సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు



సాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి బండా సాగర్‌రెడ్డి, కోశాధికారి దుబ్బాక వెంకట్‌రెడ్డి, ఆర్‌సి దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, జెడ్‌సి ఆమంచి రామలింగం, చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కొసనం రాంరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మొగుదాల రమేష్‌గౌడ్, నాంపల్లి రమేష్‌గుప్తా, పోలోజు శ్రీనివాసచారి, దాచెపల్లి రాము, పోలోజు శ్రీనివాసచారి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, వనం రాజు, వేముల నరసింహా తదితరులున్నారు.

# 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ డివిజన్ వ్యాప్తంగా దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలు, మూగ జీవాల సంక్షేమానికి అధిక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ధర్మోజిగూడెం సర్పంచు చిందం లావణ్య అన్నారు. ధర్మోజిగూడెంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు ఉచిత వైద్యం చేసి దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు హేమలత మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, మూగ జీవాల సంక్షేమానికి అందిస్తున్న తోడ్పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

# ఈ నెల 10న జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలు

నడిగూడెం, జనవరి 06 ప్రభాతవార్త

మండల స్థాయి టిఎల్ఎం విజయవంతంగా పూర్తి కావడంతో ఈ నెల 10న జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రాల్లో ఈ మేళాలను నిర్వహించాలి. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు టిఎల్ఎంతో మేళాకు హాజరు కావాల్సి ఉంటుంది. తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన టిఎల్ఎంలను తయారు చేసుకుని ప్రతి మండలం నుండి 10 మంది ఉపాధ్యాయులు మేళాకు హాజరు కావాలని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒక్కొక్క సబ్జెక్టుకు రెండు టిఎల్ఎలు తప్పనిసరిగా తీసుకువెళ్లాలి. ముగ్గురు సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌లు కూడా హాజరు కావాల్సి ఉంటుంది. టిఎల్ఎంలు ఎవరు ఆకర్షణీయంగా తయారు చేశారో గుర్తించి బహుమతులకు ఎంపిక చేసేందుకు ముగ్గురు జడ్జిలు ఉంటారు. అంతే కాకుండా మరో ఐదుగురు ఉపాధ్యాయులు ప్రతి మండలం నుండి సపోర్టుగా ఉంటారు. టిఎల్ఎం మెటీరియల్ తయారు చేసేందుకు అధికారులు నిధులు కూడా మంజూరు చేశారు. ఉత్తర్వులు జారీ కావడంతో ఆయా మండల విద్యాశాఖ అధికారులు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉపాధ్యాయులు ఆకర్షణీయంగా టిఎల్ఎంలు తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

# ప్రాథమిక పాఠశాల పనులను పూర్తి చేయాలి

హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:



హాలియా మున్సిపాలిటీ ఒకటవ వార్డులో ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా స్కూల్ అభివృద్ధికి వంటగది, మురుగు దొడ్లు, ప్రహారీ గోడ, మొదలుగూ పనులకు 23,70 లక్షలు మంజూరైనా వెంటనే పనులును పూర్తి చేయాలని సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్, కడారి సైదులు అన్నారు. శుక్రవారం మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. నిధులు మంజూరై 6 నెలలు అవుతున్న కేవలం చిన్న ప్రహారీ గొడ నామమాత్రంగా కరెంటు పని చేసి పనులు నిలిపివేశారన్నారు. వంటగది లేక అరుబయట వంట ఉండడం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. పనులు నిలిపిచోవడానికి కాంట్రాక్టర్ కారణమా, అధికారుల, ప్రభుత్వం నుంచి రావాల్సిన బడ్జెట్ రాకానా, స్కూల్ పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పనులను కొనసాగించాలని కోరారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశంకు వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.36 వేల చెక్కును శుక్రవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు మస్తాన్‌బాబు, బాలరాజు, శ్రీధర్, సాయి తదితరులున్నారు.

# అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండెబోయిన ఐలయ్య-మమత దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, పెద్దగోని రమేష్ తూర్పాటి శంకర్, అంతటి రాము, దేప అమర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఓకాంశశాస్త్రి తదితరులున్నారు.

# నేడు బిజెపి బూత్ కార్యకర్తల సమావేశం

కోదాడ టౌన్, జనవరి 06 ప్రభాతవార్త

ఈ నెల 7న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బూత్ కమిటీల సభ్యులతో వర్చువల్‌గా సమావేశం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో బిజెపి జాతీయ అధ్యక్షుడు సమావేశం నిర్వహించనున్నందున నియోజకవర్గ స్థాయిలోని కార్యకర్తలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి చాడ శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, సత్తుపల్లి ఇంచార్జి కనగాల వెంకట్రామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరి హనుమంతరావు, నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, చిట్టాబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

మునగాల, జనవరి 06 ప్రభాతవార్త



పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర వాల్, టేబుల్ క్యాలెండర్‌లను శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు, మధుబాబుల ఆధ్వర్యంలో జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కందిబండ సత్య నారాయణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, పిఆర్‌టియు నాయకులు పప్పుల వీరబాబు, బాణోతు నాగేశ్వరరావు, సామినేని శ్రీనివాసరావు, పందిరి రవీందర్‌రెడ్డి, ఒరుగంటి రవి, భూతం జ్యోతి, ఫాతిమా బేగం, జ్యోతి, పార్వతీభాయ్, భూలక్ష్మి, జాఫర్, జాన్‌విల్సన్, సైదిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి

కోదాడ రూరల్, జనవరి 06 ప్రభాతవార్త



స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, నెలకు రూ. 26 వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ స్కీం వర్కర్లకు నెలకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, సామాజిక భద్రత చర్యలు అమలు చేయాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో స్కీం వర్కర్లందరికీ ఒకే రకమైన సర్వీస్ రూల్స్ ఉండాలని, కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. గీత, కె. నరసయ్య, సుగుణమ్మ, సంధ్య, నారాయణమ్మ, ధనలక్ష్మి, మాణిక్యం, నాగమణి, రహిమాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో తేజ విద్యార్థుల ప్రతిభ

కోదాడ టౌన్, జనవరి 06 ప్రభాతవార్త

మంగుళూరుకు చెందిన మణిపాల్ యూనివర్సిటీ పాఠశాల స్థాయిలో 9వ తరగతి నుండి ఇంటర్ వరకు జాతీయ స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గీతం యూనివర్సిటీలోని కిన్నెర ఆడిటోరియంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహించారు. చరిత్ర, క్రీడలు, వినోదం, వ్యాపారం అనే అంశాలపై నిర్వహించిన క్విజ్‌లో తేజ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు షేక్ రెహాన్, మిథున్‌సాయిలు 550 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచారు. విశాఖపట్నంకు చెందిన డిపాల్స్ పాఠశాల విద్యార్థులు 300 పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విజేతలు జనవరి 14న మంగుళూరులో నిర్వహించే జాతీయ స్థాయి ఫైనల్ క్విజ్ పోటీలో తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు క్విజ్ మాస్టర్ హరీష్ బహుమతులు అందజేశారు.



# కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరం

కోదాడ రూరల్, జనవరి 06 ప్రభాతవార్త

స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిపోర్టులు, రిజిస్టర్లను పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 141 ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారికి కంటికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక పరీక్షలు చేయనున్నట్లు తెలియజేశారు. ఆరోగ్య కార్యకర్తలు గర్భిణీల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చి గర్భిణీలకు కావాల్సిన ఆరోగ్య సూచనలు, సలహాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేసుకునే విధంగా అవగాహన పెంచాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు సకాలంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విజయ్‌కుమార్, కృష్ణ, డాక్టర్ జ్యోత్స్న, సురేంద్ర, జ్యోతి, కనకదుర్గ, రూపవతి, కల్పన, కళ్యాణి, రాధ, వీరలక్ష్మి, మంగ, ప్రమీల తదితరులు ఉన్నారు.



# 70 మంది కార్మికుల జీతాలకు మోక్షం

**తమనే విధుల్లో కొనసాగించాలని**

**కాంట్రాక్టు కార్మికుల డిమాండ్**

**కౌన్సిలర్ బత్తినేని**

**హనుమంతరావు ఇంటి ముట్టడి**

కోదాడ రూరల్, జనవరి 06 ప్రభాతవార్త

గత సంవత్సరం డిసెంబర్ 30న వాయిదాపడిన మున్సిపల్ సమావేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వనపర్తి శిరీష అధ్యక్షతన మరోసారి నిర్వహించారు. ఈ సమావేశంలో 70 మంది కాంట్రాక్టు కామాటీలకు ఐదు నెలల జీతాల చెల్లింపు ప్రధాన ఎజెండాగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎట్టకేలకు కార్మికుల జీతభత్యాల బిల్లును కౌన్సిలర్లు ఆమోదించడంతో సమస్య పరిష్కారమైంది. కౌన్సిల్ సమావేశం ముగించుకుని కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మీటింగ్ హాల్ నుండి బయటకు వస్తున్న క్రమంలో మున్సిపాలిటీ ఆవరణకు చేరుకున్న కాంట్రాక్టు కార్మికులు మా పొట్ట కొట్టొద్దు, మమ్మల్ని విధుల్లో కొనసాగించాలని, మాకు జీతాలు వెంటనే చెల్లించాలంటూ ఛైర్మన్, కౌన్సిలర్ హనుమంతరావుకు వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన చేశారు. అనంతరం అక్కడి నుండి



17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఇంటి వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. ఇదంతా కేవలం కొందరు కావాలని పనిగట్టుకుని చేస్తున్నారని, 70 మంది కామాటీలకు జీతాల చెల్లింపుకు ఎవరూ వ్యతిరేకం కాదని, సంక్రాంతి పండుగ లోపు జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిరీష పేర్కొన్నారు. కౌన్సిలర్ హనుమంతరావు హైకోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమేనని, దీని వలన మరోసారి కామాటీల నియామకం విషయంలో నియమనిబంధనల ప్రకారమే జరుగుతుందని, కేవలం కొందరు సొంత రాజకీయ ప్రయోజనాల కోసమే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

నడిగూడెం, జనవరి 06 ప్రభాతవార్త



పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసిని కిషోర్ మాట్లాడుతూ ఈవెంట్స్‌లో భాగంగా 1600 మీటర్లు, 800 మీటర్లు రన్నింగ్‌లో పాస్ అయిన వారికి మెయిన్స్ ఎగ్జామ్‌లో అవకాశం కల్పించాలని, ప్రిలిమినరీ పరీక్షల్లో ఏడు మార్కులు కలపాలని, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలన్నారు. డిజిటల్ విధానంలో కాకుండా పాత పద్ధతిలోనే మ్యాన్యువల్‌గా ఎత్తు కొలవాలని, సివిల్, ఫైర్‌మెన్, కమ్యూనికేషన్ విభాగాల్లో బెస్ట్ ఆఫ్ టూ ఈవెంట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదరు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలతో కలిసి ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్, డివైఎఫ్ఐ మండల నాయకులు కొరట్ల బ్రహ్మయ్య, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు నవీన్‌కుమార్, రాంబాబు, ప్రశాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లకు బడ్జెట్ పెంచాలి

మునగాల, జనవరి 06 ప్రభాతవార్త



స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడుతూ స్కీం వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లకు నెలకు 10 వేలు పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, సామాజిక భద్రత చర్యలు అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సోంపంగు ధనలక్ష్మి, కె. సరోజనమ్మ, ఎల్. స్వప్న, ధనలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమావేశం

మునగాల, జనవరి 06 ప్రభాతవార్త

నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల సమావేశం స్థానికంగా శుక్రవారం జరిగింది. ఈ నెల 8వ తేదీన స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో కొత్త పనులు ప్రారంభమవుతున్నందున అందరూ కలిసి కట్టుగా ఐక్యంగా చర్చించుకుని ఒకే విధానంతో పనిచేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న భవన నిర్మాణ కార్మికులంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కమిటీ సభ్యులు దస్తగిరి, నాగేంద్రబాబు, సైదా, నాగరాజు, నాగేశ్వరరావు, జానీపాషా, ఆంజనేయులు, రాజు, భాషా, నడిగూడెం మండల కమిటీ సభ్యులు పల్లపు శ్రీను, మల్లిఖార్జున్, వీరన్న, వల్లెపు శ్రీను, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ బహిరంగసభకు తరలి వెళ్లిన నేరేడుచర్ల బిఆర్ఎస్ శ్రేణులు

నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసి అనంతరం నిర్వహించిన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు బహిరంగ సభకు నేరేడుచర్ల పట్టణం నుండి పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ కు మోటార్‌సైకిళ్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. నేరేడుచర్ల పట్టణం నుండి సుమారు 500మోటార్ సైకిళ్లు, 100ఆటోలు, 20ట్రాక్టర్లు, 5బస్సులు, కార్లతో భారీ ప్రదర్శనతో తరలివెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## రూ.10 కోట్ల 13 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన కెటిఆర్

నేరేడుచర్లటౌన్ జనవరి 6 ప్రభాతవార్త




తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నిధుల నుండి మంజూరైన రూ.10 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు, రూ.13లక్షలతో నిర్మించే బస్తీ దవాఖానాకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్‌లతో కలిసి రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం హుజూర్‌నగర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, కౌన్సిలర్లు అలక సరిత, కుంకు సులోచన,నాగవేణి, లలిత, షేక్ బాషా, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టోత్తర శత ఘటాభిషేకం

మేళ్లచెరువు జనవరి 6 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా 108 కలశములతో అష్టోత్తరశత ఘటాభిషేకములు, పంచామృతాభిషేకమలు, సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామ పారాయణ ములు, సప్తహారతులు, పల్లకీసేవలు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నర్సింహాచార్యులు, లక్ష్మి తరుణాచార్యులు, కృష్ణ మోహనాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో మంచినీటి, మరుగుదొడ్ల వసతి కల్పించండి

తిరులగిరి జనవరి 6 ప్రభాతవార్త



తిరుమగిరి మున్సిపాల్టీకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంచినీరు, మరుగుదొడ్ల వసతికల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాల్టీకేంద్రంలోని ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మంచినీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యంలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పాఠశాలల్లో 200 మంది విద్యార్థినిలకు కేవలం 2 మరుగుదొడ్లే ఉన్నాయని వాటిలో నీటిసౌకర్యం లేకపోవడం, దాంతోపాటు విద్యార్థులకు తాగునీటి వసతి లేక ట్యాంక్ నుండి వచ్చే కలుషిత నీటిని మంచినీరుగా త్రాగుతున్నారని సంబందిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ గోడు పట్టించుకునేవారే లేరని విద్యార్థినిలు చెపుతున్నారన్నారు. తెలంగాణ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీరు లేకపోవడం దారుణమని, వెంటనే మండల విద్యాధికారి స్పందించి పాఠశాలలో మరుగుదొడ్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, వంగాల దానయ్య, మైనార్టీ సెల్ చైర్మన్ మహ్మద్ హాఫీజ్, కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, మండలయూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర్, నాయకులు మల్లయ్య, యాదగిరి, గోళ్ల వంశీ, నర్సింహ, రవి, కొత్తపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కీంల ప్రైవేటీకరణ ఆపాలి

### .... ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

తిప్పర్తి,6జనవరి ,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశా, అంగన్వాడీ మధ్యాహ్నభోజన, విఓఏ ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పథకాలలో పనిచేస్తున్నవారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండలంలోని సిఐటియు ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ స్కీంలలో పనిచేస్తున్న కార్మికులలో అత్యధికంగా మహిళలు ,బడుగు బలహీన వర్గాలవారు ఉన్నారని , కేంద్ర రాష్ట్ర పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వీరి పట్ల ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ పథకాలు కనీస వేతనాలు అమలు చేయడంలేదని ఆరోపించారు. స్కీం వర్కర్లను కారిమకులగా గుర్తించాలని ,కనీస వేతనం 26వేలుగా గుర్తించి అమలు చేయాలని , ఆశథా, అంగన్వాడీ , వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు యాదమ్మ, సైదమ్మ, ఉమారాజేశ్వరి, వసంత, పుష్ప, రుతమ్మ, నాగమ్మ, ఎల్లమ్మ, రుద్రమ్మ, వెంకటమ్మ, పద్మ, సత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నిబద్దతతోనే ఉద్యోగులకు సరైన గౌరవం

### - ఖాజా అజ్గర్‌అలీ

తిరుమలగిరి సాగర్, జనవరి 06, ప్రభాతవార్త:



వృత్తి నిబద్ధతతోనే ఉద్యోగులకు సరైన గౌరవం లభిస్తుందని తిరుమలగిరి మండల అభివృద్ధి అధికారి ఖాజాఅజ్గర్‌అలీ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి సావిత్రిబాయ్‌పూలే అవార్డు అందుకున్న మండల పంచాయతీ అధికారి ఎస్. పద్మకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సావిత్రిబాయ్‌పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సావిత్రిబాయ్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అమె జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అయన పేర్కొన్నారు. సావిత్రిబాయ్‌పూలే అవార్డుకు ఎంపికైన పద్మకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, బీసీ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి ఇన్‌చార్జి టి. సతీష్‌చంద్ర, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు అవుల మధు, కట్టెబోయిన సైదయ్య, శివప్రసాద్, వీరయ్య, ఏపీవో నాగేశ్వర్‌రావు, ఈసీ శ్రీరాములు, బాలాజీ, కరుణాకర్, సబితారెడ్డి, నాగలక్ష్మి, వరలక్ష్మి, శ్రీను, మాధవి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి జనవరి 6 ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. ఈ నెల 8,9,10 తేదీలలో హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను శుక్రవారం మండలకేంద్రంలో ఆ విష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకోసం అనేక సంక్షేమపథకాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.100కోట్లు కేటాయించి చనిపోయిన జర్నలిస్టులకు రూ .1 లక్ష తక్షణ సహాయం కింద ఇచ్చి నెల నెలా రూ.3వేల పెన్షన్ అందజేస్తున్నట్లు చెప్పారు. హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు తరలివెళ్లి మహాసభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురుగూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కొంపెల్లి రాముగౌడ్, యామినిపోయిన రమేష్, కొమ్ము భాస్కర్, కొత్తగట్టు రాజు, చొల్లేటి రాములు, సందీప్, సుధాకర్, రవి, గంగాధర్, కృష్ణ, రాము, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



# దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**శాలిగౌరారం, జనవరి 06 (ప్రభాతవార్త)**

గతేడాది డిసెంబర్ 30వ తేదీన మండలంలోని అడ్లూరు గ్రామంలో ఎస్ఎంసి చైర్మన్ మిర్యాల భాస్కర్, కుటుంబ సభ్యులపై దాడులకు పాల్పడిన ఇంటిని ధ్వంసం చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి నూకల కిరణ్‌కుమార్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కడమంచి వెంకటయ్య, అతని అనుచరులు దాడులకు పాల్పడ్డారని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధితులు భాస్కర్, భాగ్యమ్మలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినా ఎస్ఐ సతీష్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్‌శాఖ అధికారులు సైతం అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారన్నారు. తక్షణమే దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి భూపతి అంజయ్య, అధికార ప్రతినిధి బోడ విజయ్, నిమ్మల కృష్ణ, బండమీది రమేష్, పెరుమాండ్ల నరేష్, బోడ దానయ్య, యాదయ్య, వీరయ్య, నర్సయ్య, తండ సతీష్ ఉన్నారు.



# మహాసభలను జయప్రదం చేయాలి

**మునగాల, జనవరి 06 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రమను గుర్తించి కనీస వేతన ం రూ. 26 వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి నాగమణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈ నెల 11న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నందున జయప్రదం చేయాలని కోరుతూ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర ్బంగా నాగమణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవన స్థితిగతులు దిగజారి పోతున్నాయని, కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం లేదన్నారు. చాలీ చాలని వేతనాలతో అధిక పనిభారాన్ని మోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన వారికి ఎలాంటి ప్రతిఫలం అందలేదని విమర్శించారు. కెజిబివిలను అప్‌గ్రేడ్ చేసిన తరువాత అదనపు సిబ్బందని నియమించలేదని దీంతో పనిభారం పెరిగిందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు లేవన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లలిత, మంగమ్మ, మాధవి, మౌనిక, సుజిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



# సారూ! నన్ను బాగు చేయరా?

## కుంగిపోయిన శివన్నగూడ - అంతంపేట బ్రిడ్జి ఆత్మఘోష

**మర్రిగూడ, జనవరి 06 (ప్రభాతవార్త)**

సారూ నన్ను బాగు చేయరా! కొన్నేళ్లుగా వరద తాకిడికి కుంగిపోయిన తనపై పాదచారులు, ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. నిర ంతరం రద్దీగా ఉండే వాహనాలు తనపై గుండా వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారని కుంగిపోయిన శివన్నగూడ - అంతంపేట బ్రిడ్జి ఆత్మఘోషతో అధికారులను వేడుకుంటుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల్లో భాగంగా మునుగోడులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు రోడ్ల మరమ్మత్తులకు సైతం నిధులు కేటాయించిన సందర్భంగా ఇచ్చిన నేపథ్యంలో బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో తనపై ప్రయాణించిన ద్విచక్రవాహనాలు సైతం ప్రమాదాలకు గురైన విషయాయన్నారు. ఇకపై మరిన్ని ప్రమాదాలు సంభవించకుండా తక్షణం నిధులు మంజూరు చేయించి మరమ్మత్తులు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను కుంగిన బ్రిడ్జి ఆత్మ వేడుకుంటుంది.



# నియంత ప్రభుత్వాలు మనుగడ సాగించలేవు

**కనగల్, జనవరి 06 (ప్రభాతవార్త)**



నియంత పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమళ్ల సైదులు పేర్కొన్నారు. మండలంలో మంత్రి పర్యటన సందర్భంగా బిఎస్పీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫ్యాన్ ట్యాపింగ్ చేసి కింది స్థాయి నాయకులను నిర్బంధిస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నడుపుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేసి ప్రభుత్వం తన వైఫల్యాలను మరోసారి ప్రదర్శించిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు బహుజన సమాజ్ పార్టీ ప్రత్యామ్నాయం అవుతుందనే భయంతోనే పార్టీ నాయకులను నిర్బంధించిందన్నారు. ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు కొండా నరేందర్, సుధాకర్, కృష్ణ, యాదయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులను సత్వరమే పూర్తి చేయాలి

**మాడ్గులపల్లి, జనవరి 6 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు మన బడి పథకం కింద చేపడుతున్న పనులను శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ రమేష్ మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆక స్మికంగా సందర్శించి పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలలో రాజీ పడకూడదని, సంక్రాంతిలోపు పనులను కలరింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు తరచుగా పనుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకుని పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. ముఖ్యంగా మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం విషయంలో ఆధునిక మెటీరియల్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీనాయక్, ఈడబ్ల్యుఐడిసి డిఈఈ శైలజ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చాపల శ్రీనివాస్, నిమ్మల నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ బతుకుల్లో వెలుగు

**మర్రిగూడ, జనవరి 06 (ప్రభాతవార్త)**

రాజ్యాంగ ఫలాలు మాదిగ, ఉప కులాలకు దక్కాలంటే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి అమలు చేయాలని తద్వారానే మాదిగ, ఉప కులాల బతుకుల్లో వెలుగు వస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు గ్యార శ్రీనివాస్ అధ్యక్షతన నిర ్వహించగా ఆయన మాట్లాడుతూ బిజెపి మాదిగల ఆకాంక్షను నెరవేర్చకుండా నమ్మించి మోసం చేసిందన్నారు. ఈ నెల 11న బెంగుళూరులో జరగబోయే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమిరె స్వామి మాదిగ, ఇరిగి శ్రీశైలం, జిల్లా తిరుమలేష్, జీడిమెట్ల రమేష్, ఋషిపాక శాంతికుమార్ పాల్గొన్నారు. అనంతరం మర్రిగూడ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గ్యార శ్రీనివాస్, మైలారపు రాజు, ఉపాధ్యక్షులుగా ముదిగొండ రమేష్, రంజిత్‌లతో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# బిఎస్పీ పోరాటంతోనే పారిశుద్య కార్మికులకు న్యాయం

**కోదాడ టౌన్, జనవరి 06 (ప్రభాతవార్త)**

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఔట్‌సోర్సింగ్ పారిశుద్య కార్మికులకు ఐదు నెలలకు జీతాలు ఇవ్వాలని తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పలుమార్లు మీడియా ద్వారా పారిశుద్య కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ఖండించామన్నారు. మున్సిపల్ కమీషనర్‌ను కలిసి పారిశుద్య కార్మికులకు న్యాయం చేయాలని పోరాటం చేశామన్నారు. తమ పార్టీ పోరాట ఫలితమే కౌన్సిల్ తీర్మానం వచ్చిందన్నారు. ఐదు నెలలుగా కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుని కనీసం పండుగలు చేసుకోలేక పస్తులు ఉన్నందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కారణమైనందుకు సిగ్గుపడాలన్నారు. పారిశుద్య కార్మికులకు బహుజన సమాజ్ పార్టీ ్ అండగా ఉంటుందని, పారిశుద్య కార్మికులు ఎవరి మాయమాటలు నమ్మి మోసపోవద్దని, తమ జాబ్‌లను పర్మినెంట్ చేయాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.

# ఈ నెల 10 నుండి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**చిట్యాల రూరల్, జనవరి 06 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా గుండ్రాంపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 10వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గరిసె శేఖర్ తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి ఈ నెల 9వ తేదీలోగా టీమ్ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 10,116, రెండవ బహుమతి రూ. 5116లతో పాటు మెమొంటోలను ప్రధానం చేయనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు 9948287518ను సంప్రదించాలన్నారు.

# టియుడబ్ల్యూజెహెచ్ -143 నాగార్జునసాగర్ అధ్యక్షులు కనకరాజు

**నాగార్జునసాగర్, జనవరి 6 (ప్రభాతవార్త):**

టియుడబ్ల్యూజెహెచ్ -143 నాగార్జునసాగర్ పట్టణ నూతన అధ్యక్షుడిగా కనకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని నియోజకవర్గ పరిశీలకుడు రవీందర్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటి గౌరవాధ్యక్షులు శర్మ, అధ్యక్షులుగా కనకరాజు, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షులు శ్యాంకుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌రావు, కోశాధికారి ప్రకాష్, కార్యవర్గ సభ్యులు అప్పారావు విలేకర్ల సమక్షంలో ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం నూతన అధ్యక్షులు కనకరాజు మాట్లాడుతూ జర్నలిస్టు యూనియన్ అభివృద్ధి కొరకు జర్నలిస్టుల సమస్యలపై నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు శ్రీనివాస్‌రెడ్డి, సత్య నారాయణ, సుబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ పరిపాలన వల్లే రాష్ట్రం అప్పుల పాలవుతుంది

**- ప్రజాస్వామ్య పాలనే బిజెపి లక్ష్యం**
**- మానకొండూరు నియోజకవర్గం బిజెపి పాలక్ ఎర్రం మహేష్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్ర సిఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల జరుగు తున్న పరిపాలనతోనే తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని మానకొండూరు నియోజకవర్గం బిజెపి పాలక్ ఎర్రం మహేష్ ఆరోపించారు. ఈనెల 7న నియోజకవర్గం వారిగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరగబోయే బూత్ సమ్మేళన కార్యక్రమ సమీక్ష లో భాగంగా పర్లపల్లి లోని బూత్ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉండాలంటే బూత్ స్థాయి కార్యకర్తల పరితీరే ప్రధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, ఆరాచక ప్రభుత్వం గద్దె దిగాలంటే ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలని కోరారు. గడీల పాలన ను తరలిమేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ జనం మమేకమవుతూ ప్రజా సంగ్రామ యాత్ర పేరిట ఇప్పటికే 1500 కిమీల పైగా పాదయాత్ర చేశాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని కార్యకర్తలందరూ బాధ్యత యుతంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజక వర్గాల్లో ఏకకాలంలో జరిగే బూత్ సమ్మేళన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా వర్చువల్‌వేదికగా మాట్లాడతారని తెలిపారు. మండలంలోని అన్ని బూత్ కమిటి అధ్యక్షులు, సభ్యులు, వివిధ స్థాయి పదాధికారులు అందరూ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రభారీ గడ్డ ఎడ్ల రమేష్, కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, కీసర సంపత్, గట్టు రాజు, కార్యకర్తలు పిట్టల మహేష్, కీసర గోపాల్, మూడపల్లి సమ్మయ్య, సంపత్ చారి, శ్రీకాంత్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల తిరుపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అమలు చేస్తున్న వివిధ స్కీములను పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మల్యాల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ స్కీములు ద్వారా సేవలందిస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంతో పాటుగా రాష్ట్రం స్కీంలను తొలగించి వర్కర్లను రోడ్డు పాలన చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. స్కీం పరిధిలోని వర్కర్లను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్ ను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకువచ్చే 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని వారు ఈ సందర్భంగా అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు కటకం రజిత, స్వప్న, రత్నకుమారి, లక్ష్మి, జలజ, వసంత, గంగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి గ్రానైట్ అందజేసిన ఎంపి బండి సంజయ్ కుమార్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని జమ్మికుంటలో నిర్మిస్తున్న నూతన ఆలయం శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గ్రానైట్ అందజేశారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి జీర్ణోద్ధారణ అనంతరం ఆలయం ఆగస్టు 21న ప్రారంభించి, నూతన ఆలయం నిర్మించినప్పటికి అది ఈ జనవరి 22,23,24 తేదిల్లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున, ఈ ఆలయానికి గ్రానైట్ అవసరం ఉందని ఎంపి బండి సంజయ్ కుమార్ కు తెలుపగానే 2100 ఫీట్ల గ్రానైట్ ను సుమారుగా ఒక లక్ష యాభై వేల ను బండి సంజయ్‌ను పంపియ్యడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ కమిటి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## మల్యాల మండల యాదవ సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్ ఎన్నిక

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల యాదవ సంఘం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సంఘ శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా గుడిపేట సర్పంచ్‌గా కొనసాగుతున్న గొట్టే హనుమాండ్ల యాదవ్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల యాదవ సంఘంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులుగా గడ్డం నాగరాజు యాదవ్, కడువ మధు యాదవ్, కార్యదర్శిగా చర్ల తిరుపతి యాదవ్, కోశాధికారిగా గొట్టే నరేష్ యాదవ్, రైటర్‌గా సంఘ సత్యనారాయణ యాదవ్‌లు ఎన్నికైనట్లు అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.

## షాదీఖానా భూమిని కాపాడాలని ఆర్‌డివోకు వినతి పత్రం సమర్పించిన ముస్లీం మైనార్టీ నాయకులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో భూ బకాసురుల చేతిలో భూకబ్జాకు గురైన ముస్లీం మైనార్టీ షాదీఖానా భూమి సర్వేనెంబర్ 629ను కాపాడాలని శుక్రవారం ముస్లీం మైనార్టీ నాయకులు ఆర్‌డివో హరిసింగ్‌కు వినతి పత్రం సమర్పించారు. గతంలో హుజురాబాద్ డివిజన్ ఉప ఎన్నికల సమయంలో మంత్రి హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ జమ్మికుంట ముస్లిం మైనార్టీలకు షాదీఖానా భూమి సర్వే నెంబర్ 629 ముస్లీంకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ భూమి కబ్జాకు గురైందని ముస్లీం సోదరులు జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరికి, నగర పంచాయతీ కమీషనర్ సమ్మయ్య కి చెప్పడం జరిగిందన్నారు. 31.12.2022 డిసెంబర్‌న ఎమ్మార్వో బండి రాజేశ్వరి తమ వెంట ఆర్‌ఐలు తిరుపతి, సంతోష్‌లు తీసుకుని వచ్చి విచారణ చేసి మైనార్టీలకు కేటాయించిన షాదీఖానా బోర్డును పెట్టగలరని సూచించారు. మరుసటి నాలుగు రోజుల తర్వాత రాత్రికి రాత్రి ఎవరో వచ్చి ఈ భూమి మాది అని ఫ్లెక్సీ అంటించారని ముస్లీం సోదరులు తమ ఆవేదనను అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గుల్జర్ మసీద్ సదర్ సాబ్, మొహమ్మద్ మీర్ సేన్, ఎంఎ ఫిరోజ్ జానీ, రుస్తుం, పర్వేజ్, సజ్జు, ముఖిద్ అహ్మద్, ఫయాజ్, మహమ్మద్ మౌజన్, సలీం భాయ్, సమీర్, కదిరిమియా, ఉబేదుల్లా, బాబా మియా, జమీర్, సైఫ్, మునీర్, షానవాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నుస్తులాపూర్ గ్రామ పంచాయతీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. దీనిలో భాగంగా శుక్రవారం సర్పంచ్ రావుల రమేష్ నూతన భవనాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేస్తూ మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ భవనాన్ని జనవరి 26లోపు పూర్తి చేసి రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్‌డి తాజుద్దీన్, వార్డు సభ్యులు గట్టయ్య, వంగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలో గల ఇరిగేషన్ కార్యాలయంలో టీఎన్‌జీవో ఎల్‌ఎండీ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్ ను ఈఎన్సి శంకర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగులందరూ ఐఖ్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. సంఘాలు భవిష్యత్తులో కార్యచరణ ప్రకటిస్తే అందరూ సంఘటీతంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలో కరీంనగర్ నుండి మరో ఉద్యమం ప్రారంభం కానుందని అందరూ సంఘటీతంగా ఉండాలని, సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ శంకర్, టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఎల్‌ఎండీ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్, జిల్లా కార్యదర్శి దారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుల సంఘం లక్ష్మణ రావు, జిల్లా ఈసి మెంబర్ సరిత, యూనిట్ ప్రధాన కార్యదర్శి అంబటి నాగరాజ్, నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యూనిట్ ట్రెజరర్ పుప్పాల అశోక్‌రెడ్డి, కయ్యం శ్రీనివాస్, యుగేందర్ రెడ్డి, పత్తెం శ్రీనివాస్, ధనలక్ష్మి, ఫోర్త్ క్లాస్ అధ్యక్షులు బుర్ర రాజయ్య, కార్యదర్శి చిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుత పోటీ ప్రపంచ తరుణంలో తెలంగాణలో పల్లెలు పండుగలకు, సంస్కృతికి నిలయమైనవని, అందులో పల్లెల్లో అత్యంత వైభవంగా జరిగే పండుగ పట్ల తెలంగాణ సంస్కృతిని, ప్రాముఖ్యతను మరింత పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు సంక్రాంతి శోభను విరజిల్లేలా పతంగులు ఎగురవేసి పిండి పదార్థాలతో, గంగిరెద్దు ఆటలు, రంగవల్లులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల వికాసానికి కథలు దోహదం

చిట్యాల రూరల్, జనవరి 06 ప్రభాతవార్త

బాలల వికాసానికి కథలు దోహదం చేస్తాయని, విజ్ఞానాన్ని పెంచుతాయని ప్రముఖ కవి, కథా రచయిత, సీనియర్ జర్నలిస్టు పాటి మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన న్నత పాఠశాలలో శుక్రవారం కథా రచనలో నైపుణ్యం సాధించేందుకు కథా రచన పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులకు కార్యశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై కథా రచనలో సమస్యలు అనే అంశంపై విద్యార్థులకు కథలో వస్తువు ఎంపిక ఎలా ఉండాలో, కథను ఎలా ప్రారంభించాలి, కథలో మలుపు ఏ విధంగా ఉండాలి, కథా శీర్షిక ఎలా ఉండాలి, కథలో ఎలాంటి భాషను ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఒక సమస్య ఉండాలని, ఆ సమస్యను రచయిత ఎలా పరిష్కరించాలో సోదాహరణంగా వివరించారు. కథ చదివేటప్పుడు పాఠకులకు ఆసక్తి కలిగించాలన్నారు. కథలు నైతిక విలువలను, ఆత్మవిశ్వాసాన్ని పె ంపొందిస్తాయని గొప్ప కథా రచయితల కథలు చదివి మంచి కథలు రాయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే వట్టిమర్తి పాఠశాల నుండి విద్యార్థులు చేసిన విజ్ఞాన యాత్ర నేపథ్యంతో మంచి కథా సంకలనం రావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోకూరి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు



పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణ, ఉపాధ్యాయులు ఎన్. యాదయ్య, అరుణకుమారి, నీరజ, బిఆర్ రాజు, మధుసూదన్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసం అమాయకులైన కార్మికులను తప్పుదారి పట్టించిన నాయకులు

### సహచర కౌన్సిలర్ ఇంటిపై దాడి అమానుషం

కోదాడ రూరల్, జనవరి 06 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో కాంట్రాక్టు పద్ధతిపై నియమించబడిన 70 మంది పారిశుద్య కార్మికులకు వారు పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించాలనే మంచి ఉద్దేశ్యంతో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, సదరు తీర్మానం ఎలా అయినా జరిగిపోతుందని తెలిసి కూడా అమాయకులైన కార్మికులనరు కొంత మంది తమ రాజకీయ లబ్ది కోసం, వారికి నిజం చెప్పకుండా ధర్నా పేరుతో మున్సిపాలిటీకి తీసుకువచ్చి తనకు వ్యతిరేకంగా నినాదాలు చేయించడం విడ్డూరంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాంట్రాక్టర్‌ను నియమించడం వలన ఐదు నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వడం కుదరలేదని, దీనిపై సహచర కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు కోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశానుసారం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం టెండర్ రద్దు చేసి తదుపరి కార్మికులకు పనిచేసిన కాలానికి జీతాలు



ఇవ్వడానికి కౌన్సిల్ నిర ్ణయం తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. కౌన్సిలర్ కోర్టును ఆశ్రయించ డంతోనే రాబోయే రోజుల్లో సరైన పద్ధతిలో కార్మికులను నియమించు కునేందుకు మార్గం సుగమం అయిందని, ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయ లబ్ది కోసం కొందరి సూచనలతో అమాయకులైన కార్మికులతో కౌన్సిలర్ ఇంటిపై దాడి చేయడం అమానుషమన్నారు. ఎంతో ప్రశాంతంగా ఉండే కోదాడ పట్టణంలో రాజకీయ లబ్ది కోసం ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురి చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం హేయమైన చర్య అని ఆమె పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

### -మండల శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి

పెద్దవూర, జనవరి 6 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని కెకెతండాలో గ్రామాలాభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవూర మండల పరిధిలో కెకెతండాలో ఎస్‌డి యాఫ్ నిధులతో 20లక్షల రూపాయల సిసి నిర్మాణానికి శంకుస్థాపనను స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాలలో అభివృద్ధితో కలకలాడుతున్నాయి అని గుర్తు చేశారు. గ్రామ తండాలలో ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్‌యార్డు, స్మశాన వాటిక లాంటి అభివృద్ధి పథకాలలో గ్రామంలో నూతన సంతరంచు కుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడి ్డ, ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండల ఎంపిపి భగవాన్‌నాయక్, స్థానిక సర్పంచ్ బనావత్ శంకర్‌నాయక్, స్థానిక ఎంపిటిసి దేవసాని లక్ష్మమ్మ, పెద్దవూర



పిఎసిఎస్ చైర ్మన్ గుంటక వెంకట ్రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, మాజీ ఎంపిపి కురాకుల అంతయ్య యాదవ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు రవికుమార్‌నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవినాయక్, మండల ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వాసుదేవుల సత్యనారాయణరెడి ్డ, బాలాజీ నాయక్, మండల నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీలను నిర్వీర్యం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

నల్లగొండ అర్బన్,6జనవరి,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వంలో కెసిఆర్ ప్రభుత్వం గ్రామ పంచాయితీలను నిర్వీర్యం చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుదాకర్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ పున్నకైలాస్‌నేత,తండు సైదులుగౌడలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంనుండి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. దీంతో అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం



గ్రామ పంచాయితీలను నిర్వీర్యం చేయడాన్ని నిం ిసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కువద్ద ధర్నాకు సిద్ద పడగా కెసిఆర్ ప్రభుత్వం కుట్ర పూరితంగా టిపిసిసి చీఫ్‌రేవంత్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులును అక్రమంగా అరెస్టు చేసిందని ధ్వజమెత్తారు.ఈ నెల 9న ఇందిరాపార్కువద్ద చేపటనున్న మహాధర్నాను పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు పార్టీలకతీతంగా ఉద్యమించాలని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు,నల్లగొండల వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్, నాయకులు అల్లి సుభాష్‌యాదవ్, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతమ్, ఇంతియాజ్ అలఅ, మహేందర్, శివ,రాజు, మధు,జలందర్‌రెడ్డి, కోట శ్రీనివాస్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## అల్లుకుపోయిన నిర్లక్ష్యం

చిట్యాల రూరల్, జనవరి 06 ప్రభాతవార్త



మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి పిచ్చి మొక్కల తీగలు, ముళ్ల పొదలు దట్టంగా అల్లుకున్నాయి. తొలగించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాయి. విద్యుత్ ప్రమాదాలు, సరఫరాకు అవరోధాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. పిచ్చి మొక్కలను తొలగించి ప్రమాదాలను నివారించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## వంద పడకల వైద్యశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్,6జనవరి,ప్రభాతవార్త:



అభివృద్ధిలో నకిరేకల్‌ను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ బస్టాండ్ సమీపంలో రూ.32కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల పనులను శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్‌రావుతో కలిసి పనులను పరిశీలించారు. వైద్యశాలను సకాలంలో పూర్తి చేసి పేదలకు మెరుగైనసేవలు అందించేవిదంగా కృషిచేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి జనవరి 6 ప్రభాతవార్త



గర్భిణీ మహిళలు సహజ కాన్పు కొరకు చేయవలసిన వ్యాయామం గురించి మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మల్లెల వందన మా ట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో సహజ కాన్పు అయే ్యవిధంగా ఆరోగ్యసిబ్బంది,గర్భిణీ స్త్రీలు చేయవలసిన వ్యా యామం, పాటించవలసిన నియమాల గురించి వివరిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆస ్పత్రులలో కాన్పు అయిన మ హిళలకు కేసిఆర్ కిట్‌తోపాటు ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు, మగబిడ్డ పుడితే రూ.12వేలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచం ద్రు, స్వరూపకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హాస్పటల్‌లో వాస్కులర్ సర్జన్‌ను నియమించండి

నేరేడుచర్లరూరల్ జనవరి 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లా హస్పటల్‌లో ఒక వాస్క్యులర్ సర ్జన్‌ను నియమించాలని డయాలసిస్ రోగులురాష్ట్ర ప్రభుతా ్వన్ని కోరుతున్నారు. డయాలసిస్ రోగులు సర ్జరీ చేయించుకోవడానికి వేలాదిరూపాయలు ప్రైవేట్ హాస్పటల్స్‌లో ఖర్చు అవుతుంది. డయాలసిస్ రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించిన రాష్ట్ర ప్రబుత ్వం, సిఎం కెసిఆర్ వాస్క్యులర్ సర్జన్‌ను నియమించి డయాలసిస్ రోగులకు సౌకర్యం కల్పించాలని, డయాలసిస్ రోగులు వాలియా, నారాయణరెడ్డి, శంకర్, కృష్ణయ్య, నాగేందర్ తదితరులు కోరుతున్నారు.

# సంతోషిమాత ఆలయ వార్శికోత్సవం

**చింతపల్లి,6జనవరి,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామంలోని శ్రీభవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సంతోషిమాత ఆలయ వార్శికోత్సవం సందర్భంగా శుక్రవారం భారత్ రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి,పున:నిర్మాణంకోసం బిఆర్‌ఎస్ పార్టీ కృషి చేస్తుందని, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు సిఎం కెసిఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ,రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరుచేస్తూ అభివృద్ధి చేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరిపై సంతోషిమాత అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, గొడుకొండ్ల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ మల్లోజు జగన్‌చారి, బిఆర్‌ఎస్



పాఈర్ట నాయకులు మాస బాస్కర్ కొండూరు శ్రీనివాస్, పూల యాదయ్య, అండేకార్ హరీ ప్రసాద్,రాచమల్ల కార్తీక్,రత్నాల వేణు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌పి ఫోన్ హాక్ చేసినవారిని శిక్షించాలి

**భువనగిరి టౌన్, జనవరి 06 ప్రభాతవార్త :**

బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అద్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను హ్యాకింగ్ చేసినినందుకు నిరసనగా బిఎస్‌పి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు బాసాని మహేందర్ ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్రవ్యాప్తంగా బిఎస్‌పికి పెరుగుతున్న ఆదరణ చూపి ఓర్వలేక ప్రవీణ్‌కుమార్ ఫోన్ ట్యాపర్ చేయడం అనేది పిరికి పందల చర్య అని విమర్శించారు. వెంటనే ఫోన్ ట్యాపర్ చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గొల్లపల్లి అనీల్‌కుమార్, సీనియర్ నాయకులు బట్టు రాంచంద్రయ్య, వడ్డెపల్లి దాసు, జిల్లా మహీళా కన్వీనర్‌లు పసునాది సంతోష, ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి క్యాసాని నవీన్ యాదవ్, బండారు జహ:గీర్, రజిత, సిలివేరు నర్సింగ్ రావు, బర్రె నరేష్, రాము, చుక్క సుమన్, అన్నంపట్ల ఉపెందర్, రాజు యాదవ్, మహేందర్, శ్రావణ్,



కిరణ్, విజయ్, ప్రదీప్, బబ్లూ, శివప్రసాద్, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి

**భువనగిరి టౌన్, జనవరి 06 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు. శుక్రవారం సిఐటియు ఆద్వర్యంలో భువనగిరి తహశీల్దార్ కార్యాలయం ముందు స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్కీముల్లో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నబోజన ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధిహామి వివోఏ వివిధ పథకాల్లో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న స్కీంవర్కర్లను పర్మనెంట్ చేయకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కేంద్రప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటున్నదని అన్నారు. వెంటనే స్కీం వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిరంకుశ వైఖరి విడలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,




ఉపాధ్యక్షురాలు సీహెచ్ రామకుమారి, నాయకులు కృష్ణ, నాగమణి, చంద్రకళ, కళ్యాణి, శ్యామల, పద్మాబాయి, లలిత, సరోజ, కళమ్మ, పద్మ, జమున, స్వప్న, అండాలు, భువనేశ్వరి, శారధ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన జెడ్పిచైర్మన్

**భువనగిరి టౌన్, జనవరి 06 ప్రభాతవార్త :**

తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పలువురు జెడ్పిచైర్మన్‌కు శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ధనావత్ బీకునాయక్, జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ బి.శ్రీనివాస్‌రావు, మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఏపాల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు అప్పల చంద్రమౌళి, జనరల్ సెక్రెటరీ రచ్చ ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మందడి ఉపెందర్‌రెడ్డి, రాంబాబు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి శుక్రవారం హరితాహారం పాటించాలి

**నల్లగొండ అర్బన్,6జనవరి,ప్రభాతవార్త:**



హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి. రమణాచారి స్తానిక13వ వార్డులో స్థానికులతో కలిసి హనుమాన్ గుడి ప్రాంతంలో మొక్కలు నాటి నీరు పెట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రతి శుక్రవారం హరితాహారం పాటిస్తూ మొక్కలకు పాదులు తీసి ,నీరుపోసి సంరక్షించాలన్నారు.ఇండ్లలో కుండీలు,కూలర్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్‌రడెడ్డి మున్సిపల్ డిప్యూటి,ఎడ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్, హరితాహారం సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో శిక్షణా కార్యక్రమాలు



**చండూరు,6జనవరి,ప్రభాతవార్త:**

శుక్రవారం మండలంలోని బంగారిగడ్డలోగల రైతు వేదికలలో రైతులకు ప్రస్తుత యాజమాన్య పంటలపై మునుగోడు ఎడిఏ ఎల్లయ్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీల స్థాయిలో చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరిలో నాటు వేసిన తరువాత నీరు ఎప్పటికప్పుడు మార్చాలని, పిలక గుళికలు వేయడంవల్ల ఎక్కువ పిలకలు చేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. పాస్పరస్ సంబందించిన ఎరువులను చివరి దమ్ములో వేయాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ తిమ్మారెడ్డిగూడెం రైతు వేదికలో పాల్గొని రైతులకు కిసాన్ ఈ కెవైసీ చేసుకోవాలని తెలిపారు. అదేవిదంగా యాసంగిలో వేసిన పంటల వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాలలో ఆయా క్లస్టర్లకు సంబందించిన వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రారైతు బంధు సమితి అధ్యక్షులు,రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అన్నప్రాసన

**చింతపల్లి,6జనవరి,ప్రభాతవార్త:**

అంగసన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ఐసిడిసి సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు. చింతపల్లి మండలం కూర్మపల్లి గ్రామంలోని 3అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం ఆమె చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోరిగం జంగయ్య,అంగన్‌వాడ టీచర్లు మిలమ్మ ,సుగణమ్మశామీమ్ వబేగం,ఆయాలు,ఇదమ్మ, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# ఆటోలు నిలుపుటకు పార్కింగ్ స్థలం కేటాయించాలి

*భువనగిరి టౌన్, జనవరి 06 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆటోలు నిలుపుటకు ప్రభుత్వం పార్కింగ్ స్థలం వెంటనే కేటాయించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి భువనగిరి టూ ఘట్కేసర్ రూట్ ఆటో కార్మికుల సమాశం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికులైన ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పాలక ప్రభుత్వాల విధానాలవల్ల కార్మికుల బతుకులు దయనీయ స్థితిలో కొనసాగుతున్నాయని, ఆటో కార్మికుల బ్రతుకులు మరింత దిగజారాయని, ఆకాశాన్నంటిన ఇంధన, నిత్యావరస వస్తువుల ధరలు, ఆటో ఫైనాన్సియర్ల వేధింపులతో చావలేకన బ్రతకలేక కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేశ్, ఏఐటియుసి జిల్లా కార్యవర్గసభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు ఆదిమూలం బాబు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను మోసం చేసిన కేసిఆర్

*భువనగిరి టౌన్, జనవరి 06 ప్రభాతవార్త :*



మాటలతో మైనార్టీలను మళ్లి కెసిఆర్ మోసం చేశారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమూద్ అతహార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో అతహార్ మాట్లాడుతూ గతనెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా 50 కోట్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేద మైనార్టీలకు సబ్సిడి లోన్‌లు ఇస్తామని ప్రకటన విడుదల చేశారు. కానీ ఆ బడ్జెట్ రాష్ట్ర వ్యాప్తంగా సరిపోదని రాష్ట్రవ్యాప్తంగా 1000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది నిరుపేద మైనార్టీలకు సబ్సిడి లోన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు వాహెద్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి సోహైల్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి ముసుగులో సంపదను అమ్ముతున్న బిజెపి

*మోత్కూర్, జనవరి 06 ప్రభాతవార్త :*



దేశంలోని బిజెపి ప్రభుత్వం దేశభకి ్త ముసుగులో హిందూబావజాలాన్ని అడ్డంపెట్టుకుని దేశ సంపదను కార్పోరేట్లకు కట్టబెడుతుందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. శుక్రవారం సిపిఎం పార్టీ దత్తప్పగూడెం గ్రామశాఖ సమావేశం మామిడి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలు కష్టించి పన్నుల ద్వారా నిర్మించుకున్న అనేక ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు చౌకదారుగా కట్టబెడుతూ దేశసంపదను లూటి చేస్తుందని విమర్శించారు. రైల్వే, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, బొగ్గు తదితర సంస్థలను అమ్ముతూ ప్రజాకార్మికులకు స్వేచ్ఛలేకుండా నిర్వీర్యం చేసు ్తందని, వంటగ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు విపరీతంగా పెంచారని నిత్యవసర వస్తులవులపై కూడా జిఎస్‌టి పేరుతో డబ్బులు వసూలుచేస్తున్నారని విమర్శించారు. కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు మర్చిపోయారని, ఉద్యమంలో మరిణించిన రైతులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లి ంచాలని స్వామినాథ్ కమిటి సిఫారసుల మేరకు మద్దతు ధరులు పెంచి చట్ ్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి మామిడి పద్మ, మండల కమిటి సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, మల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*బొమ్మలరామారం, జనవరి 06 ప్రభాతవార్త :*



ˊమండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన దారావత్ శ్రీను యాక్సిడెంట్ కావడంతో ఆయనను పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని నాగినెనిపల్లి ఎంపిటిసి పక్కీరు రాజేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, గాంధినాయక్, సంపత్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు

*భూదాన్‌పోచంపల్లి, జనవరి 06 ప్రభాతవార్త :*

పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీకి చెందిన బుర్రు అరుణ బుధవారం భర్తతో గొడవపడి సాయంత్రం ఇంట్లో ఎవరూలేని సమయంలో తన ముగ్గురు పిల్లలతో పాటు ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయింది. భర్త ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో ఇవ్వరూలేకపోవడంతో అనుమానం వచ్చి ఆకూచి కోసం భూదాన్‌పోచంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును చేధించి 24 గంటలలోపు లక్కారంలో కనిపించడంతో తననను తీసుకువచ్చి కుటుంబ సభ్యులను అప్పజెప్పారు. కేసును త్వరగా చేధించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

*భువనగిరి, జనవరి 06 ప్రభాతవార్త :*




ప్రభుత్వం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు స్టే ఇచ్చిన ఏడు మల్టిఫుల్ మార్కులను కలపాలని అన్నారు. లాంగ్ జంప్ నాలుగు మీటర్ల నుండి మూడు మీటర్లకు తగ్గించాలని, రన్నింగ్‌లో పాస్ అయిన వారికి, ప్రశ్నాపత్రంలో వచ్చిన తప్పుడు మార్కులు అన్నీ కూడా కలిపి మెయిన్స్ రాయడానికి అకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిప్రకాష్, రాఖేష్, యశ్వంత్, సాయి కృష్ణ, ఈశ్వర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి సేవలు ఉపయోగించుకోవాలి

*చిట్యాల,6జనవరి,ప్రభాతవార్త:*



ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసి సేవలను ప్రజలు ఉపయోగించుకుని సంస్థను ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఆఫీస్‌వద్ద ప్రజలవద్ద కు ఆర్టీసి కార్యక్రమంలో భాగంగా టిఎస్ ఆర్టీసి నల్లగొండ డిపో ఆధ్వర్యంలో వికలాంగుల బస్సు పాస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన దివ్యాంగుల అప్లికేషన్‌లు డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కమీషనర్ రామదుర్గారెడ్డి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు గోదుమగడ్డ జలంధర్‌రెడ్డి, జడల చిన్నమల్లయ్య, జిట్లా బొందయ్య, యాదయ్య, సిలువేరు శేఖర్, చిత్రగంటి ప్రవీణ్, ఆర్టీసి అధికారులు ఏఆర్ రెడ్డి, పాపయ్య, ఎంఎన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

*అడ్డగూడూర్, జనవరి 06 ప్రభాతవార్త :*



ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యరు ్థలకు న్యాయం చేయాలని ప్రభుత్వ పనితీరుకు నిరసనగా దున్నపోతుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ పాల్గొని మాట్లాడుతూ రెండు నెలలుగా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు హైకోర్టు స్టే ఇచ్చిన ఏడు మల్టిపుల్ మార్కులను కలపాలని, లాంగ్ జంప్ 4 మీటర్ల నుండి 3 మీటర్లకు కుదించాలని, రన్నింగ్‌లో పాస్ అయినవారికి మెయిన్ పరీక్షకు అకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు మధు, ప్రేమ్‌కుమార్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన అయిలయ్య

ఆత్మకూర్(ఎం), జనవరి 06 ప్రభాతవార్త :



మండలంలోని శింగారంలో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడాపోటీలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాపోటీల ద్వారా యువతలో ఐక్యమత్యం, పోరాటస్పూర్తి కలుగుతుందన్నారు. క్రీడాపోటీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, సింగారం సర్పంచ్ జామ యాదయ్య, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఓబిసి అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, నాయకులు పోతగాని మల్లేశం, దేవరపల్లి ప్రభాకర్‌రెడ్డి, పల ్ం రాజు, ఎలగందుల శ్రీను, కోరె మల్లేశం, అంబటి కిరణ్, విఘ్నేష్, సురేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల ప్రారంభం విజయవంతం చేయాలి

అడ్డగూడూర్, జనవరి 06 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎం ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 8వ తేదిన చౌళ్ల రామారం సమీపంలోగల నూతన గోదాముల ప్రారంభోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి, విద్యాశాఖమంత్రి, గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని, పలు గ్రామాల నుండి బారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోద్య, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజి మార్కెట్ చైర్మన్ మహేందర్‌నాద్, వైస్ ఎంపిపి పురుశోత్తంరెడ్డి తదితర మండల నాయకులు, గ్రామాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, జనవరి 06 ప్రభాతవార్త :

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ఇన్ఫర్మేషన్ కమీషనర్ డాక్టర్ శంకర్ నాయక్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రగతి, కోశాధికారి యాదగిరి, మహిళా అధ్యక్షురాలు వినోద, ఉపాధ్యక్షులు ఈరస్వామి, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నర్సింహ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లత, రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ మరింత బలోపేతం

## ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి

గుండాల, జనవరి 06 ప్రభాతవార్త :



ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మనఊరు మనబడి పథకంలో భాగంగా వెల్మజాల, గుండాల గ్రామాల్లోని పాఠశాలలకు మంజూరైన అభివృద్ది పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన చేసిన ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి విద్యాబోధన జరుగుతున్న విదానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్, జెడ్పిటిసి కోలుకొండ లక్ష్మి రాములు, జిల్లా కోఆప్షన్‌సభ్యులు ఎండి.ఖలీల్, తహశీల్దార్ జ్యోతి, ఎంఈఓ శ్రీధర్, సర్పంచ్‌లు సంగి బాలకృష్ణ, చిందం వరలక్ష్మి, పాల అబ్బులు, దార సైదులు, దుంపల శ్రీనివాస్, మాజి ఎంపిపి సంగి వేణుగోపాల్, ఎంపిటిసిలు పొన్నగాని మహేష్, కుంచాల సుశీల, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరీపుద్దిన్, పిఆర్ఏఈ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారాన్ని గర్భిణీస్త్రీలు, బాలింతలు తీసుకోవాలి

బీబీనగర్, జనవరి 06 ప్రభాతవార్త :




గర్భిణీస్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మండలంలోని రాఘవపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీస్త్రీలు, తల్లులతో నిర్వహించిన శుక్రవారం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాబ్యాసం చేయించారు. గర్భిణీ స్త్రీలు తల్లిబిడ్డల సంరక్షణ, పోషకాహారం విలువల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకే జిల్లావ్యాప్తంగా శుక్రవారం సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిశువుకు మొదటి వెయ్యి రోజులు బిడ్డయొక్క మెదడు అభివృద్ది వేగంగా ఉంటుందని, పోషకాహార లోపాలనికి గురికాకుండా కాపాడాలని, అందుకోసం తల్లి పోషకారం తీసుకోవాలని 180 ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా రక్తహీనత అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ జిల్లా అధికారి కృష్ణవేణి, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్ లలిత, వైదేహి, అంగన్‌వాటి టీచర్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

గుండాల, జనవరి 06 ప్రభాతవార్త :



మండలంలోని మరిపడగ గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై వైద్యసేవలు పొందిన అనంతుల లక్ష్మయ్యకు మంజూరైన రూ.60 వేలు, జటంగి మల్లేశ్‌కు మంజూరైన రూ.35 వేలు, పిట్టల సక్కుబాయి కుటుంబానికి మంజూరైన రూ.25 వేల చెక్కులను ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదకాలంలో నిరుపేదలను అక్కునచేర్చుకోవడానికి ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందిస్తుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల శ్రీనివాస్, ఉపసర్పంచ్ తోటకూరి శ్రీనివాస్, నాయకులు అనంతుల శేఖర్, ఉప్పలయ్య, లక్ష్మినారాయణ, అనంతుల ఉప్పలయ్య, చంద్రయ్య, బిక్షపతి, నాగరాజు, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బూత్ కమిటీల సమావేశం

ఆత్మకూర్(ఎం), జనవరి 06 ప్రభాతవార్త :



మండల బిజెపి బూత్ కమిటీల ముఖ్య నాయకుల సమావేశాన్ని మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మండల బిజెపి ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆలేరు పాలక్ మాజి ఎమ్మెల్యే ములుగూరి బిక్షపతి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాస వెంకటేశ్వర్లు, కల్లెం రవీందర్‌రెడ్డి, తుమ్మల మురళిధర్‌రెడ్డి, బొట్టు అబ ్బయ్య, గజరాజు కాశ్శనాథ్, బొబ్బల ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, లోడి వెంకటయ్య, చామకూర శివ, రాంబాబు, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**

దైవదరశనానికి వెళ్ళి ప్రమాదవశాత్తు తీవ్రగాయాలపాలై కోలుకుంటున్న పట్టణ కేంద్రానికి చెందిన కొప్పు లింగస్వామిని మాజి శాసన సభ్యులు వేముల వీరేశం శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రమాదంలో లింగస్వామి భార్య మృతి పట్ల ఆయన తన సంతాపాన్ని తెలియజేశారు.వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ వారికి ఆర్థిక సహకారాన్ని అందజేశారు.లింగస్వామిని పరామర్శించిన వారిలో వేముల సత్తయ్య, మట్టిపల్లి శ్రీనివాస్, గడ్డం పశుపతి,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్ పాదయాత్రకు సంఘీభావం

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



పీడిత వర్గాల అభ్యున్నతిని ఆకాంశిస్తూ కొనసాగుతున్న స్వరాజ్య పాదయాత్రకు ప్రజలంతా తమ సంఘీభావాన్ని తెలపాలని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య అన్నారు. డా॥విశారదన్ మహారాజ్ చేస్తున్న పదివేల కిలోమీటర్ల పాదయాత్ర నార్కట్‌పల్లి చేరుకున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన వారి శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు.

# రామలింగేశ్వరుని మాస కళ్యాణం

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కన్నులపండువగా కళ్యాణ పర్వాన్ని కొనసాగించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని తరించారు.చెర్వుగట్టులో ప్రతి నెల అమావాస్య జాతర ప్రత్యేక పూజలు, పౌర్ణమి కళ్యాణోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, అధికారులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే అశయాలను సాధించాలిః టీఎస్‌యూటీఎఫ్

**హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:**



సావిత్రిబాయి పూలే అశయాలను సాధించే దిశగా మహిళలు అవకాశాలు అందిపుచ్చుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అద్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హాలియాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల శాఖ అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతీయ మహిళా సంఘసంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయుని పూలే అని, అదునిక విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి సాద్యమవుతుందన్న పూలే అశయ సాదనాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయునిలకు బహుమతులను, స్వీట్లను పంపిణీ చేసి అభినందించారు. కార్యక్రమంలో జెడ్‌పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, చింతపల్లి రవీందర్, ప్రతాప్, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, ప్రశాంత్‌కుమార్, హైమావతి, పద్మ,. కల్పలత, గిరిజ, శకుంతల, అస్మా, మన్నెం సౌజన్య, కస్తూర్బా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కమలాద్రీశుని కళ్యాణ మహోత్సవం

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం షాపల్లిలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నర్సింహ్మాచార్యులు, రాకేశాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మండల వాసులు, చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.స్వామి వారి కళ్యాణోత్సవంలో మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఉత్సవ కార్యక్రమాలకు తన వంతు సహకారంగా 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట సిద్దగోని స్వామి గౌడ్, బింగి కొండయ్య, పుల్లెంల అచ్చాలు, గడ్డం పశుపతి,మట్టిపల్లి శ్రీనివాస్,మాదాసు నర్సింహ్మ,గ్రామస్థులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# అనిత మరణం పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**



ఇటీవలి రోడ్డు ప్రమాదంలో తవ్రంగా గాయపడి మృతి చెందిన పట్టణానికి చెందిన కొండ అనిత మృతి పట్ల మాజి శాసన సభ్యులు వేముల వీరేశం తవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆమె అంతిమ యాత్రలో పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట బింగి కొండయ్య, సిద్దగోని స్వామి గౌడ్, పుల్లెంల అచ్చాలు, గడ్డం పశుపతి, మట్టిపల్లి శ్రీనివాస్, మాదాసు నర్సింహ్మ, సత్తయ్య, నర్సింహ్మ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు

**గుండాల, జనవరి 06 ప్రభాతవార్త :**



ఇటీవల మండలంలోని సీతారాంపురం గ్రామంలో చనిపోయిన మొగిలిపాక మహేందర్, బొడిగె ఇంద్రయ్య, గుండు లక్ష్మమ్మ, కొప్పె లచ్చమ్మ కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున రూ.5000 చొప్పున ప్రతీ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కోలుకొండ లక్ష్మి రాములు మాట్లాడుతూ ఆపదకాలంలో నిరుపేదల కుటుంబాలకు చేయుతనివ్వడానికి బిఆర్ఎస్ పార్టీ ఆహర్నిషలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాదవి మాదవరెడ్డి, ఉపసర్పంచ్ పాలడుగు మల్లేశ్, నాయకులు మాటూరి కాశయ్య, మల్లెపాక సురేష్, మల్లారెడ్డి, మొగిలిపాక రవి, ఏనుగు సోమయ్య, రవి, గాలయ్య, మాధవరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**వలిగొండ, జనవరి 06 ప్రభాతవార్త :**

పట్టణాలలో, గ్రామాల్లో మౌళిక వసతలు కల్పనే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని



నాతల్లగూడెంలో ఎస్సి కమ్యూనిటీ హాల్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను, గోకారం గ్రామంలో బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.కోటి 13 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించనున్నారు. అనంతరం మండలంలోని సంగెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్‌రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమ బాలనర్సింహ, సర్పంచ్‌లు ఉలిపె మల్లేశం, మద్దెల సందీప్, తుర్కపల్లి మాధవి సుధాకర్, రాంరెడ్డి, ఎంపిటిసి మెడె నర్సింహ, కాసుల కృష్ణ, సత్యనారాయణ, సురకంటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



**హాలియా, ప్రభాతవార్త. జనవరి 6:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని హాలియాలోని అర్‌అండ్‌బి అతిధి గృహంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా కమ్మంపాటి గురవయ్య, ఉపాధ్యాక్షులుగా నల్లమెట్టి వెంకటరమణ, దారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట్టే సైదయ్య, కోశాధికారి బండా శ్రీధర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా చవ్వా వెంకట్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా కుక్కడపు రమేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాశీ, రమణనాయుడు, హరి, బిక్షపతి, రవితేజ, రాజు, నరేష్, కోటి, సురేష్, శివ, శంకర్, ప్రభాకర్, జాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లిలో నూతన ఆసుపత్రి కోసం ఎంపీపీ స్థల పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి,జనవరి 06,(ప్రభాతవార్త): మండలంలోని గుడిపల్లి గ్రామంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం శుక్రవారం నాడు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి శిథిలావస్థకు చేరడంతో స్థానిక ప్రజలు, ఎంపీపీ సహకారంతో ఎమ్మెల్యే రవిందర్‌కుమార్‌కు విన్నపించుకోవడంతో ఆయన వెంటనే స్పంది ంచి నూతన భవన నిర్మాణం కోసం కోటి రూపాయలను ముంజురు చేయించడం జరిగింది, ఆసుపత్రి స్థల నిర్మాణం కోసం ఎంపీపీ ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు, గుడిపల్లి గ్రామంలోని వైస్ ఎంపీపీ, సర్పంచ్, వైద్యాదికారి మరియు గ్రామ ప్రజలతో కలిసి ఎంపీపీ స్థల పరిశీలన చేయడం జరిగింది, మండల అభివృద్ధి కోసం, నూతన ఆసుపత్రి భవన ఏర్పాటు కోసం సహకరి ంచిన స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్‌కు వారు ప్రత్యే కమైన కృతజ్ఞతలు తె లియ జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితన ర్సింహ్మా, స్థానిక సర్పంచ్ శిలం శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ యడ్ల యాదగిరి, వైద్యాదికారి ప్రియ ంక, బోయ సూ దా కర్‌రెడ్డి, గోలి రవి, కర్ణయ్య తదితరులు పా ల్గొ న్నారు.



# నర్సరీ పనులను త్వరగతిన పూర్తి చేయాలి

## -కూలీలు ఉపాధీహామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎంపిడివో మోహన్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జనవరి 06,(ప్రభాతవార్త): మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో హరితహారం కోసం ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఎంపిడివో మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆయన మండలంలోని ఘటినెమలిపురం, కోదండపురం, మాదాపురం, పోల్క ంపల్లి, భీమనపల్లి, ఘనిప ల్లి, కేశంనేనిపల్లి గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న నర్సరీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎలాంటి మొక్కలు కోరుకుంటున్నారో, అవే మొక్కలను పెంచాలని అలా చేస్తే ప్రజలు మొక్కలను ఇష్టంగా పెంచుతారని అప్పుడే ప్రభుత్వం లక్ష్యం వందశాతం నెరవేతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని నర్సరీల పనులను పూర్తి చేసి విత్తనాలను నాటాలని ఆయన సంబందించిన అధికారులకు సలహాలు, సూచనలు చేయడం జరిగింది, అదేవిధంగా మండలంలోని ఉపాధీహామి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నర్సరీ పనుల విషయంలో సంబందించిన అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంటులు తదితరులు పాల్గొన్నారు.




# బీట్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ క్రైం,జనవరి 6 (ప్రభాతవార్త) పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో శుక్రవారం రూ.ఒక కోటి50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. నారకట్‌పల్లి-అద్దంకి బైపాస్ నుండి ఇందిరమ్మకాలనీ ఎన్ఎస్‌పి కాలువ బ్రిడ్జి వరకు కిలోమీటర్ మేర బిట్ డబుల్ రోడ్డును అర్‌అండ్, మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,కౌన్సిలర్ సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు, సర్పంచ్ భూక్యావత్ లలితనర్సునాయక్, డీతలు గణేష్, సాయిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# గోదా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కవిత

మిర్యాలగూడ రూరల్, జనవరి 6 (ప్రభాతవార్త)



పట్టణంలోని హనుమాన్‌పేట రామాలయంలో మహిళలు సామూహిక ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంలో సినీ నటి, బిజెపి మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్ కవిత పాల్గొని గోదా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణుని అనుగ్రహం పొందేందుకు పాశురపఠనం శుభప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు సాంబశివరావు, సుబ్బారావు, హరిగోపాల్, లక్ష్మినారాయణ, చిలుకూరి శ్యామ్, శ్రీనివాస్‌రావు, ప్రసాద్, పూజారి కారంపూడి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రవీందర్‌రావును కలిసి ఎఎంసి చైర్మన్ చంద్రారెడ్డి



త్రిపురారం, జనవరి 6 ప్రభాతవార నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన మండలకేంద్రానికి చెందిన మర్ల చంద్రారెడ్డి ఎమ్మెల్సీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా భా.రా.స ఇంచార్జి తక్కెళ్ల రవీందర్‌రావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అయన ఎఎంసి చంద్రారెడ్డిని అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు అందరు కృషి చేయాలన్నారు. అయన వెంట శ్రీనివాస్‌రెడ్డిలున్నారు.

# ఎఓను వెంటనే సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త




అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న గిరిజన సంక్షేమశాఖ కార్యాలయ ఎఓని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎఓను సస్పెండ్ చేయాలని కోరుతూ శుక్రవారం సిఎం క్యాంప్ కార్యాలయానికి పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, నరేష్‌లు మిర్యాలగూడలో పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యావాలంటీర్ల నియామకంలో ఎఓ జాఫర్ సీనియారీటి విస్మరించి డబ్బులు తీసుకొని ఇతరులను నియమిస్తున్నట్లు ఆరోపించారు. విదేశీ విద్యా నిధి మంజూరిలో పర్సెంటెజ్ వసూలు చేస్తున్న ఉద్యోగిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి కుర్రా సైదానాయక్, వదూద్, జగన్‌నాయక్, వీరన్న, ఉపేందర్, సమ్మద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి బకాయిలు రికవరీ చేయాలి: పిడి రామేశ్వర్



మిర్యాలగూడ క్రైం, జనవరి 6 ప్రభాతవార్త స్త్రీ నిధి బకాయిలు రివకరికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని మెప్మా పిడి శ్రీపాద రామేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్యపార్క్‌లో నిర్వహించిన పట్టణ మహిళా సమాఖ్య ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లకు స్త్రీ నిధి పథకంపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణ పరిధిలో రెండు మహిళా సమాఖ్యలలో స్త్రీనిధి బకాయిలు పేరుకపోయాయని, మెప్మా సిబ్బంది త్వరితగతిన వాటిని రికవరీ చేయాలని ఆదేశించారు. రికవరీలో అలసత్వం పొరపాట్లు గుర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పది రోజుల్లో స్త్రీనిధి బకాయిలు పూర్తిగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, స్త్రీ నిధి రిజనల్ మేనేజర్ జి.మహేందర్‌కుమార్, మెప్మా డిఎంసి శివాజీనాయక్, టిఎంసి బక్కయ్య స్త్రీనిధి మేనేజర్ సుధాకర్, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వరి, సిఎల్ఆర్‌పి పార్వతి, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు అరుణ, అనిత, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె-హెచ్-143 అధ్యక్షులుగా రమేష్




త్రిపురారం,జనవరి 6 (ప్రభాతవార్త త్రిపురారం మండలం టియుడబ్ల్యూజె హెచ్-143 అధ్యక్షులుగా రమేష్(సాక్షి) ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కత్తి సైదయ్య తెలిపారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సంఘ సభ్యుల సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులుగా గద్దల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి బీదెల్ల శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా జొన్నలగడ్డ నరేష్, కోశాధికారిగా రావుల బిక్షపతితో పాటు కార్యవర్గ సభ్యులుగా తల్లం శ్రీనివాస్, బచ్చలకూరి వెంకన్న, మధు, కోటేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కత్తి సైదయ్యను ఎన్నికున్నారు. ఈ సమావేశంలో రేపూరి దశరథ, పడిశెల సైదులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు అర్థిక సహాయం అందిస్తా

## -పేదింటి మైనార్టీ యువతికి మొదటి విడత రూ.60వేలు అందజేత

### ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మిర్యాలగూడ క్రైం, జనవరి 6 ప్రభాతవార్త

పట్టణంలోని 43వ వార్డుకు చెందిన షేక్ సిమ్రా ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు అర్ధిక సహాయం చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపి కోమటిరెడి వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక 43వ వార్డుకు చెందిన షేక్ జహంగీర్ అటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా వారి కుమార్తె సిమ్రాకు ఎంబీబీఎస్‌లో సీటు వచి నప్పటికీ విద్యను కొనసాగించే అర్ధిక స్థోమత లేదు. ఇదే విషయమై స్థానిక కౌన్సిలర్ ఎండి జానిపాషా దృష్టికి రాగా శుక్రవారం హైద్రాబాద్ వెళ్లి ఎంపిని కలిసి పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన ఎంపి వెంకట్‌రెడ్డి సదరు ఎంబీబీఎస్ స్టూడెంట్ మొదటి విడతగా రూ.60వేలు అందజేశారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం అందజేయాలని కోరారు.

# గ్రేటర్ హైద్రాబాద్ ఎల్ఈడీ ఓనర్స్ అధ్యక్షుడిగా

## తుర్కపల్లి మండల వాసి ఎన్నిక

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వంటేరు శరత్ చంద్రారెడ్డిని గ్రేటర్ హైద్రాబార్ ఎల్ఈడీ ఓనర్స్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నిక గ్రేటర్ హైద్రాబాద్ ఎల్ఈడీ ఓనర్స్ అసోసియేషన్ హయత్‌నగర్‌లోని ధనుంజయ గార్డెన్‌లో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా నక్క కార్తీక్‌గౌడ్, ట్రెజరర్‌గా భానుగుప్త, వివిధ కమిటీలను రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సమక్షంలో ప్రమాధ స్వీకారం చేయించారు. అనంతరం శరత్ చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్



ప్రధాన కార్యదర్శి రాంపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఎల్ఈడీ ఓనర్స్ రాష్ట్ర కమిటీ మెంబర్ కన్నెగుండ్ల అశోక్, శంకర్, జయేందర్‌రెడ్డి, దాసుగౌడ్, సుమన్‌గుప్తా, వినోద్, రాజు, తిరుపతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు ములకలపల్లి, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపూర్, మాదాపూర్ గ్రామాల్లో కళ్యాణలక్ష్మి చెక్‌లను ఎంపీపీ భూక్యా సుశీల, రవీందర్‌నాయక్, జడ్పీవైస్‌చైర్మన్ బిక్కు నాయక్‌లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, సర్పంచ్‌లు సోక్కుల మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు నర్సింహులు, ధనావత్‌భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్లగొండలో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు

కట్టంగూర్, జనవరి 7 ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన నల్లగొండలో శనివారం పిఆర్‌టియు భవన్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, స్థానిక వార్డుసభ్యులు మునుగోటి ఉత్తరయ్య పేర్కొన్నారు. ఈమేరకు ఆయన కట్టంగూర్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ, కత్తుల తులసీదాస్, మారపాక అంజయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు

# స్కీమ్ వర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్ల దేశవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం తుర్కపల్లి ఉపతహసిల్దార్ పీ.కల్పనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ .. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం గ్రామీణ ఉపాధి హామీ ఐకేపీ విబికే తదితర 72 స్కీములలో దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు పనిచేస్తున్నారు. ఇందులో దేశంలో ఒక కోటి మంది మన తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు గత 40 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారు. స్కీముల ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ పట్టణ గిరిజన ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు సదుపాయాలు కల్పించడంలో ఈ స్కీం వర్కర్లు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన అత్యధిక మంది స్కీం వర్కర్లు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా



ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ మండల నాయకురాలు పల్లెపాటి శ్యామల, పత్తిపాటి తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన మాజీ జడ్పీటిసి

కట్టంగూర్, జనవరి 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండలకేంద్రానికి చెందిన చెరుకు శ్రీనివాస్‌ను శుక్రవారం



మండలకేంద్రంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. శ్రీనివాస్‌ను సన్మానించిన వారిలో కట్టంగూర్ సర్పంచి చెనగోని సతీష్, మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహ, సోమగాని రామకృష్ణగౌడ్, గోశిక అంజన్‌కుమార్, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, గూనల లింగయ్య, బుచ్చాల వెంకన్న, కోమటి దశరథ,గుండు పరమేష్, గుండు శేఖర్, చిక్కుల లింగయ్య,మేడి నాగరాజు, వీరమల్ల హనుమాన్, మద్దెల గణేష , మేడి ఉపేందర్, ఎరుల విజయ్, మహేష్, ఉమేష్, మురళి ఉన్నారు.

# పలువురి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, జనవరి 6 ప్రభాతవార్త

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరశం శుక్రవారం మండలకేంద్రంలో పలువురి కుటుంబాలను పరామర్శించారు. మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరితో కలిసి ఆయన మండలకేంద్రానికి చెందిన చెవుగోని శంకర్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్‌కు చెందిన మేడి యాదయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన మేడి భూదేవమ్మ మృతిచెందడంతో ఆమె మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, మాజీ ఎంపిటిసి ఐతగోని నర్సింహ, మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహ, సోమగాని రామకృష్ణగౌడ్, గోశిక అంజన్‌కుమార్, కానుగు శ్రీను, ఐతగోని సైదులు, గూనల లింగయ్య,



బుచ్చాల వెంకన్న, చెరు శ్రీనివాస్, కోమటి దశరథ,గుండు పరమేష్, గుండు శేఖర్, చిక్కుల లింగయ్య,మేడి నాగరాజు, వీరమల్ల హనుమాన్, మద్దెల గణేష , మేడి ఉపేందర్, ఎరుల విజయ్, మహేష్, ఉమేష్, మురళి ఉన్నారు.

# యాసంగి సాగు పై రైతులకు శిక్షణ

కట్టంగూర్, జనవరి 6 ప్రభాతవార్త

యాసంగి వరిసాగులో యాజమాన్య పద్దతులపై శుక్రవారం మండలంలోని పామన్‌గుండ్ల రైతు వేదిక యందు రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్ రైతులకు వరి పంటలో కలుపు నివారణ, నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కులంకశంగా వివరించారు. ప్రస్తుతం వరినాట్లు వేసిన దశలో ఉన్నాయని, రైతులు మోగి పురుగు తమ పొలాల్లో నష్టం కలిగించినట్లయితే మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ ముజాహిద్



నాయక్, రైతు బంధు కోఆర్డినేటర్ రాంబాబు, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

# సస్యరక్షణపై రైతులకు అవగాహన

కేతేపల్లి,6జనవరి, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతు వేదికల్లో యాసంగి వరి పంటలో రైతులు తీసుకోవాల్సి నసస్యరక్షణ చ ర్యలపై శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన క ల్పించారు. ముఖ్యంగా జింకు దాతులోపం తదితర సమస్యలపై ఏయే మందులు పిచికారి చేయాలో రైతులకు వివరించారు. అదేవిదంగా మండల పరిధిలో పిఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతూ ఈకెవైసి చేయించుకోని రైతులందరూ ఈ కెవైసి చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఈవో బాలరాజు, ఉమేష్, వీరేష్, ఎంఏవో పురుషోత్తం ,స్తానిక రైతులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

డిండి, జనవరి 6 ప్రభాతవార్త

అనుమానాస్పదస్థితితో వ్యక్తి మృతిచెందిన సంఘటన డిండి మండలంలోని దేవత్‌పల్లి తండాలో చోటుచేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం దేవత్‌పల్లికి చెందిన బాణావత్ కల్యాణ్(36)కు మండలంలోని పెద్దతండాకు చెందిన దేవితో 17సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కాగా వారికి ఒక పాప, బాబు ఉన్నారు. గత మూడు,నాలుగు సంవత్సరాలుగా కల్యాణ్, దేవిల మధ్య మనస్పర్థాలు రావడంతో ఇరువురు వేర్వేరుగా ఉంటున్నారు. దేవి హైద్రాబాద్‌లో ఉంటుంది. గత మూడు రోజుల క్రితం తన తల్లిగారి ఊరైన పెద్దతండాకు వచ్చింది. దీంతో ఆ విషయం తెలుసుకున్న కల్యాణ్ ఈనెల 3న అత్తగారింటికి వెళ్లాడు. అయితే కల్యాణ్ ఆ రాత్రి భోజనం చేసి అక్కడే నిద్రించాడు.తెల్లవారేసరికి లేవకపోవడంతో అత్తతోపాటు ఇతరులు గమనించి 108కు సమాచారం అందించడంతో దేవరకొండకు తరలించారు. అక్కడ డాక్టర్ల సలహామేరకు మెరుగైన చికిత్సకొరకు హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 8గంటల ప్రాంతంలో కల్యాణ్ మృతిచెందాడు. ఈమేరకు మృతుని సోదరుడు తన తమ్ముడి మృతిపై అనుమానాలు ఉన్నాట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని మామ,భార్యతోపాటు ఇతర కుటుంబసభ్యులపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఈమేరకు మృతుని సోదరుడు బాణావత్ దూప్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు.



# టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

డిండి, జనవరి 6 ప్రభాతవార్తడిండి



మండలకేంద్రంలోని కస్తూరి భాగాంధీ బాలికల పాఠశాలలో టిఎస్ యూటిఎఫ్ గుండ్లపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. తదనంతరం జిల్లా సాంస్కృతిక కన్వీనర్ శ్రీగిరి యాదయ్య చేతులమీదుగా టిఎస్‌యూటిఎఫ్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్,డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఈ డైరీ, క్యాలెండర్ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.రామారావు,ఉపాధ్యక్షులు యం.సుజాత, ప్రధానకార్యదర్శి నారోజు పవన్,కోశాధికారి వి.శ్రీనయ్య,మహిళ కన్వీనర్ ఉషారాణి,నాయకులు వీరబాబు,కమల పాఠశాల ఎస్.ఓ.లక్ష్మి ఉపాధ్యాయులు అబ్జాల్ బియాభాని,శకుంతల,నాగమణి,ధనలక్ష్మి,కావేరి,ప్రేమలత,విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

దేవరకొండ,6జనవరి, ప్రభాతవార్త:

గత ప్రభుత్వాల కంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఈ నెల 8న హైద్రాబాద్‌లో జరుగనున్న టియుడబ్ల్యూజె 143 రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వందకోట్లు నిధులు కేటాయించిందన్నారు. టియుడబ్ల్యూజె 143 యూనియన్ ఏర్పడిన అనతికాలంలోనే అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమానికై కృషి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె 143 నాయకులు కొమ్మనమోని అంజేయులు యాదవ్, సయ్యద్ పాషా, సముద్రాల వేణు, సింగం నారాయణ , ముదిగొండ రామదాస్,బిజిలి లింగం, వంగాల రమేష్ చారి, అంజన్,సుబాస్, శ్రీనివాస్ యాదవ్,మణి, శ్రీధర్, మొయినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# దయాలసిస్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,6జనవరి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు వాటి పనితీరు దేశంలో మరెక్కడా లేవని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోడయాలసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్లు కిడ్నీ వ్యాదిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఆక్సిజన్ ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైరమన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, బొడ్డుపల్లి కృష్ణ,డ ఇసిహెచ్ మాతృనాయక్, సూపరిండెంట్ రాములు నాయక్, డాక్టర్లు కృష్ణ, రవి, తదితరులు

# ప్రభుత్వ ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలి

## ఆల్ఇండియా సమతా సైనిక్‌ధళ్

కొండమల్లేపల్లి,6జనవరి, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా సమతా సైనిక్ ధళ్ ఉపాధ్యక్షుడు ఏకుల సురేష్ శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్‌లో పనిచేస్తున్న మల్లిఖార్జున్ అనే ఉపాధ్యాయుడిని ఈ నెల 2 కొందరు వ్యక్తులు పాఠశాలనుండి బలవంతంగా బయటికి తీసుకెళ్లి తీవ్రంగా అవమానించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌లో పిర్యాదుచేసినప్పటికి నిందితులను అరెస్టు చేయకపోవడం ధారుణమన్నారు.చట్టానికి లోపడి పని చేస్తున్న వారిపై ఇలాంటి ఘోరం జరగటం అమానుషమన్నారు. ఈ ఘటనలో ధళితుడైన ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా సమతాసైనిక్ ధళ్ నల్లగొండ జిల్లా నాయకులు ఆడెపు సతీష్, పెరుమాళ్ల వినోద్‌కుమార్,

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తిప్పర్తి,6జనవరి, ప్రభాతవార్త:

తిప్పర్తి మండల కేంద్రంలో జనవిజ్ఞానవేదిక, ఈ తరం యూత్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటును మండల తహసీల్దార్ కృష్ణయ్య , ఎంపిడివో మహేందర్‌రెడ్డి, జెవివి రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణా రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలో రాణించి సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు. మూడనమ్మకాలకు వ్యతిరేకంగా చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శ్రీకాంత్, ఈతరం యూత్ సభ్యులు జంజిరాల సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మన్నెం భిక్షం, సిఐటియు మండల కన్వీనర్




భీమగాని గణేష్,ఆకటి లింగయ్య, మంగమ్మ, రొట్టెల జానయ్య, సైదులు,శివ, శ్రీకాంత్, మహేష్,తదితరులు పాల్గొన్నారు

# జికె టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

కొండమల్లేపల్లి,6జనవరి, ప్రభాతవార్త:



స్థానిక కొండమల్లే పల్లి మండల కేంద్రంలోని క్రాంతి డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జికె టాలెంట్ టెస్ట్‌లో డివిజన్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు షీల్డ్ బహుమతి అందజేశారు. ఏఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ సేవా నాయక్, అధ్యక్షులు ఎర్ర నగేష్, రాజు నాయక్, ఏకుల సురేష్, రమావత్ రమేష్, చింతపల్లి సతీష్‌గౌడ్, సంతీప్, ఎండి ఖాదర్ , ప్రసాద్ సాయిరాం, బన్నీ, ఉపాద్యయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఆశా కార్యకర్తల వినతి

నల్లగొండ అర్బన్, 6జనవరి,ప్రభాతవార్త:



తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేశారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దృష్టికి సమస్యల పరిష్కారానికై తీసుకువెళతామని ఈసందర్భంగా భూపాల్‌రెడ్డి ఆశావర్కర్లకు హామి ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందజేసినవారిలో టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్‌కుమార్, ఆశా కార్యకర్తలు జిల్లా అధ్యక్షురాలు కె. శైలజ, కార్యదర్శి కె. కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు సైదులు నాయక్, నాగిళ్ల మురళి, ఆశా కార్యకర్తలు పద్మావతి, దేవకి, వీరబద్రమ్మ, ప్రేమలత, తదితరులు ఉన్నారు.

# నేడు పిల్లి రామరాజు యాదవ్ జన్మదినం

నల్లగొండ అర్బన్, 6జనవరి,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణాధ్యక్షులు , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వ వార్డు కౌన్సిలర్ పల్లి రామరాజు యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించే కార్యక్రమాల్లో రామరాజు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్‌కెఎస్ ఫౌండేషన్ కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లి రామరాజు పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిభిరం తో పాటు పట్టణంలో చర్ల పల్లి బైపాస్ నుండి బైక్ ర్యాలీ తోపాటు, కేక్ కటింగ్, అన్నసంతర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు.

# ప్రతి పేద ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు

**.... మంత్రి కెటిఆర్**

**.... గట్టుప్పల్‌లో చేనేత క్లస్టర్‌లు ప్రారంభం**



చండూరు/గట్టుప్పల్,6జనవరి, ప్రభాతవార్త:

ప్రతి పేదవారి గడపగడపకు చేరేలా సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికా బద్ధంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర పురపాల,పట్టణ అభివృద్ధి ,పరిశ్రమలు,చేనేత వాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శుక్రవారం మును గోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలంలో 2కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు ,డ్రైన్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా 8కోట్ల 91లక్షల 75వేల రూపాయలతో గట్టుప్పల్,తేరట్‌పల్లి చేనేత సమూహాలకు భూమిపూజ, నేతన్నసహాయం చేసే సంక్షేమ పథకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేతన్నకు ఇచ్చిన మాట ప్రకారం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని చెప్పి ఈ రోజు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ఈ చేనేత క్లస్టర్‌వల్ల గట్టుప్పల్‌లో 460మంది లబ్ధిదారులకు మేలు కలుగుతుందని, చేనేత శాఖ ద్వారా ఆసు యంత్రాలు, భీమా, పోదుపు కార్యక్రమాల కింద సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గట్టుప్పల్ మండల ఇన్చార్జ్‌గా పనిచేసినట్లు మండలంను అన్ని హంగులతో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. మును గోడు శాసన సభ్యులుగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించారని, ఆతరువాత రెండు సార్లు నియోజకవర్గంలో పర్యటించినట్లు తెలి పారు. గతంలో పని చేసిన శాసన సభ్యులు 4సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధినతదని పట్టించు కోలేదని , ప్రస్తుత శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర రైతు బంధు అధ్యక్షులు , జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎంఎల్‌సిలు ఎల్ రమణ, ఎంసి కోటిరెడ్డి, శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి,గాదరి కిశోర్,రవీంద్రనాయక్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, ఆర్డీవో జయచంద్రారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా చండూరులో హెలీప్యాడ్‌కు చేరుకున్న మంత్రి కెటిఆర్‌కు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, జెడ్‌పి చైర్మన్ నరేందర్‌రెడ్డి, శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# చండూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**........ మంత్రి కెటిఆర్**



చండూరుటౌన్,6జనవరి,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంసి కోటిరెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలతో కలిసి40కోట్ల తో అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.చండూరు పట్టణంలో రహదారి సుందరీకరణకు రూ. 30కోట్లు, 2కోట్లతో సమీకృత మార్కెట్,5లక్షలతో షాపింగ్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా రూ.30కోట్లతో మెయిరోడ్ సెంటర్‌లైట్స్, 10వార్డులకు సిసి రోడ్డుకు 2కోట్ల రూపాయలు, 2కోట్ల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్,2కోట్ల రూపాయలతో చండూరు మున్సిపల్ భవనం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కెటిఆర్ శంకుస్థాపన చేశారు.కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కోడి వెంకన్న, ,కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్; కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాధిక శ్రీనివాస్ గుంటి వెంకటేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాదవి వెంకట్‌రెడ్డి, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

**-సినీ నటి బిజెపి నాయకురాలు కవిత**



వేములపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అనూహ్యంగా ఎదుగుతుందని రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని సీనినటి బిజెపి నాయకురాలు కవిత అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ కమిటీ సభ్యులు శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని పార్టీని గెలిపించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపైన ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కడం లేదని రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు సామాజిక తెలంగాణను కోరుకుంటున్నారని అది బిజెపితోనే సాధ్యమవు తుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బిజెపి జెండాది మ్మెను ఆవిష్కరించారు. చిరా సాంబమూర్తితో ఫోన్లో మాట్లాడిన బండి సంజయ్ వేములపల్లి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు చిర సాంబమూర్తిలక్ష్మి దంపతుల కుమార్తె చిర తపస్వి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయాన్ని సినీనటి బిజెపి నాయకురాలు కవిత బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన బండి సంజయ్ చిర సాంబమూర్తికి ఫోన్‌చేసి తపస్వికి మెరుగైన చికిత్సకు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని అందుకు తనవంతు సహాయం సహకారం అప్పుడు ఉంటుందని ధైర్యం చెప్పారు. బిజెపి మండల ధ్యక్షులు చిర సాంబమూర్తియాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభారి గొంగిడి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ రతన్‌సింగ్, జిల్లాప్రధాన కార్యదర్శి యడ్ల రమేష్, బంటు సైదులు, మాలి దామోదర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, కొండేటి సరిత, పెదమామ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శులు పుట్టల సందీప్, చిలివేరు జగదీష్, మండల నాయకులు పందిరి భాగ్యమ్మ, తిక్కనబోయిన నరేష్, శ్రీరామోజు రవి, పెదమామ నాగేంద్రమ్మ, తమ్మి నారాయణ, అంకెపాక అంజయ్య, మేక జయరాజు, చింతకాయల సైదులు, కుమార్, మహేష్, జవ్వాజి సత్యనారాయణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం, జనవరి 06 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ శనివారం మండలంలో పర్యటించనున్నట్లు బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల మండల పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలలకు చెందిన నాయకులను పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం రామగిరి, జాలోనిగూడెం గ్రామాల్లో ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# మన ఊరు - మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి


అనంతగిరి, జనవరి 06 ప్రభాతవార్త



మన ఊరు - మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మన ఊరు - మన బడి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మన ఊరు - మన బడి పథకంలో నిర్మిస్తున్న మంచి నీటి ట్యాంకులు, వంట గదులు, మరుగుదొడ్లు, విద్యుత్, మరమ్మత్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనులు పూర్తి చేసి వసతులు విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు హరికిషన్, సుధాకర్, డిఆర్‌పి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# 'యమ'డేంజర్‌గా మారిన మాల్ - మర్రిగూడ కంకర రోడ్డు

మర్రిగూడ, జనవరి 06 ప్రభాతవార్త



ఆదమరిస్తే అంతే ఈ రోడ్డు యమపురికి దారి అన్న చందంబుగా మాల్ - మర్రిగూడ కంకర రోడ్డు తయారైంది. గత పది నెలల క్రితం మరమ్మత్తులు చేపట్టిన సదరు రోడ్డుపై నిత్యం ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. కిలోమీటరున్నర దూరం రోడ్డు రూ. 1.50 కోట్ల నిధులతో మంజూరైన బిటి రోడ్డు వేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాడు. కంకర రోడ్డు వేసి బిటి వేయడం మరిచారు. కంకర తేలడంతో దుమ్ము ధూళి గాలికి లేవడంతో ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం నవంబర్‌లో మాల్ కేంద్రానికి చెందిన గుండు విజయ్‌కుమార్ అనే వ్యక్తి కంకర రోడ్డుపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురై మృతి చెందాడు. సదరు కాంట్రాక్టర్ మాత్రం కంకర రోడ్డుకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం మంజూరు చేస్తేనే బిటి రోడ్డు పనులు చేపడతానని మొరాయించినట్లు పలువురు పేర్కొంటున్నారు. గతంలో పలుమార్లు ఈ రోడ్డు మరమ్మత్తుల కోసం ధర్నాలు చేసిన సంఘటనలు సైతం నెలకొన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా కంకర తేలిన రోడ్డు 'యమ' డేంజర్‌గా మారిందని ప్రయాణీకులు వాపోతున్నారు. సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు తక్షణం కంకర రోడ్డును బిటి రోడ్డుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.